


# విజయభాను




విశాఖపట్నం, గురువారం 09-08-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 311 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలకు

# రంగం సిద్ధం

- నేడు పాడేరులో అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు పూర్తయిన ఏర్పాట్లు
- వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరవుతున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు
- సుమారు 5వేలమందికి గిరిజనులకు అటవీ హక్కుల చట్టం క్రింద పట్టాల పంపిణీకి ఏర్పాట్లు
- రూ.259.44 కోట్ల పనులకు శంకుస్థాపనలు, రూ.5.28 కోట్ల పనులకు ప్రారంభోత్సవాలు
- ఏజెన్సీలో నెట్‌వర్కు కనెక్టివిటీ పెంచే 32 జియో టవర్లను ప్రారంభించనున్న ముఖ్యమంత్రి
- జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



విశాఖపట్నం: ఈనెల 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను పాడేరులో అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. గిరిజనుల సంస్కృతి, వారసత్వ సంపద, హక్కుల పరిరక్షణకు గుర్తుగా 2015 నుండి రాష్ట్ర వేడుకలుగా విశాఖజిల్లాలో ప్రభుత్వం ఎంతో అట్టహాసంగా ఈ ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. గతంలో మాదిరిగానే ఈ ఏడాది కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ వేడులకు ముఖ్య అతిధిగా హాజరవుతున్నారన్నారు.

పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జరిగే ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలకు ముఖ్యమంత్రి హాజరవుతారని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు,

తరువాయి 2లో..

# దివికేగిన దిగ్గజనేత



కరుణానిధి మృతదేహం వద్ద విలపిస్తున్న కుటుంబ సభ్యులు

- హాజరయిన రాజకీయ, సినీ ప్రముఖులు
- అభిమానుల తొక్కిసలాట
- ఇద్దరి మృతి .. 33మందికి గాయాలు
- కన్నీటి పర్యంతమైన అభిమానులు
- మెరీనా బీచ్ వద్ద అంత్యక్రియలు
- ప్రభుత్వ లాంఛనాలతో అంతిమ సంస్కారం

చెన్నై : లక్షలాది మంది అభిమానులు, డీఎంకే కార్యకర్తల అశ్రు నయనాల మధ్య ద్రవిడ ఉద్యమ సూరీడు, తమిళనాడు రాజకీయ దిగ్గజం కరుణానిధి అంత్యక్రియలు ముగిశాయి. చెన్నై మెరీనా బీచ్‌లో కరుణానిధికి కన్నీటి వీడ్కోలు పలికారు. తన రాజకీయ గురువు అన్నాదురై స్మారక కేంద్రానికి ఆనుకుని ఉన్న అన్నా స్క్వేర్‌లో కేంద్ర ప్రభుత్వ లాంఛనాలతో ఖననం చేశారు. తమ అభిమాన నేతను కడసారి చూసేందుకు డీఎంకే శ్రేణులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు, సినీ ప్రముఖులు మెరీనా బీచ్‌కు భారీగా తరలివచ్చారు. కరుణానిధి సతీమణి రాజాత్తి అమ్మాళ్, కుమారులు ముత్తు,అళగిరి, స్టాలిన్, కుమార్తెలు సెల్వి, కనిమొళి, మారన్ సోదరులు, ఇతర కుటుంబ సభ్యులు అంత్యక్రియలకు హాజరై కన్నీరు మున్నీరుగా విలపించారు. కాంగ్రెస్ నేత

తరువాయి 7లో..





# మీకు అండగా నేనుంటా

## పాదయాత్రలో దివ్యాంగుడితో జగన్



శంఖవరం (తూర్పుగోదావరి) :విధి వక్రించి దివ్యాంగుడిగా మారాను. ఎటువంటి ఆధారం లేదు. ఆదుకోండన్నా అంటూ బంగారయ్య పేటకు చెందిన దివ్యాంగుడు గుర్రాల నానిబాబు వైఎస్ జగన్‌కు మొరపెట్టుకున్నాడు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా గ్రామానికి వచ్చిన జగన్‌ను నడవలేని స్థితిలో వీల్‌చైర్‌లో కుటుంబ సమేతంగా వచ్చి కలుసుని

తరువాయి 2లో..

# దేశం మహానేతను కోల్పోయింది

## టీడీపీ అధినేత చంద్రబాబు



అమరావతి: తమిళనాడును అగ్రశ్రేణి రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో కరుణానిధి సేవలు అసమానమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీర్తించారు.

గుంటూరు జిల్లా మంగళగిరిలో నోడల్ అధికారుల రాష్ట్రస్థాయి సదస్సు సందర్భంగా ముఖ్యమంత్రి సంతాప తీర్మానాన్ని చదివి వినిపించారు. సభికులతో కలిసి రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. తమిళ ప్రజలు, కరుణానిధి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కరుణానిధి రాటుదేలిన రాజకీయ వేత్త. కోట్ల మందిని ప్రభావితం చేసిన విలక్షణ నాయకుడు. తమిళనాడులో తిరుగులేని నేత. దక్షిణ భారతదేశంలో పెద్ద రాజకీయ శక్తిగా ఇన్ని సంవత్సరాల పాటు కొనసాగారు. రాజకీయ రంగంలోనే కాకుండా కళా రంగంలోనూ తనదైన ప్రత్యేకత చాటుకున్నారు. ఎన్నో సామాజిక మార్పు లకు నాంది పలికారు. కరుణానిధితో నాకు మంచి అనుభవం ఉంది. తెదేపా వ్యవస్థాపకుడు ఎన్టీఆర్‌తో ఆయన చాలా సన్నిహితంగా మెలిగేవారు. 1996లో యునైటెడ్ ఫ్రంట్ ఏర్పాటు చేసినప్పుడు కరుణానిధి అండగా నిలిచారు. సుదీర్ఘ రాజకీయ ప్రస్థానాన్ని ఏర్పాటుచేసుకున్న కరుణానిధి చనిపోవడం తమిళనాడుతో పాటు దేశానికి తీరని లోటు అని అన్నారు.







# ఎన్నారైలు ఆర్టీఐ దరఖాస్తులు చేయరాదు

దిల్లీ: సాధారణంగా ప్రభుత్వ పాలనా యంత్రాంగం, ప్రభుత్వ రంగ సంస్థల నుంచి ఏదైనా సమాచారం కావాలంటే సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుంది. అయితే ఎన్నారైలకు ఆ వెసులుబాటు లేదట. ఈ మేరకు కేంద్రమంత్రి జితేంద్రసింగ్ లోక్‌సభకు ఇచ్చిన లిఖిత్వ పూర్వక సమాధానంలో పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టం, 2005 ప్రకారం.. కేవలం భారతీయ పౌరులకు మాత్రమే ఆర్టీఐ ద్వారా దరఖాస్తు చేసుకునే హక్కు ఉంటుంది. ఎన్నారైలు ఇందుకు అర్హులు కారు అని జితేంద్రసింగ్ తెలిపారు. అంతేగాక.. సహచట్టం ద్వారా సమాచారం పొందాలనుకునే వారికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే సౌలభ్యం ఉందని వెల్లడించారు.

www.rtionline.gov.in వెబ్‌సైట్‌కు వెళ్లి అందులోని కావాల్సిన మంత్రిత్వ శాఖ లేదా ప్రభుత్వ విభాగాన్ని ఎంపిక చేసుకుని దరఖాస్తును నింపొచ్చని జితేంద్రసింగ్ తెలిపారు. ప్రస్తుతం 2,200 ప్రభుత్వ విభాగాల వద్ద ఈ ఆన్‌లైన్ దరఖాస్తులను పరిశీలించే వ్యవస్థ ఉందని చెప్పారు. ఈ దరఖాస్తులకు రుసుము కూడా ఆన్‌లైన్ ద్వారానే చెల్లించాలని కేంద్రమంత్రి వెల్లడించారు.



# 10న శంకరంబాడి సుందరాచారి జయంతి వేడుకలు




తెలుగు భాషా పరిరక్షణ సమితి సమావేశంలో దృశ్యం

విజయనగరం: మన రాష్ట్రీయ గీతం " మా తెలుగు తల్లికి మల్లెపూదండ " రాసిన శంకరంబాడి సుందరాచారి జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకుని తెలుగు భాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మహారాణిపేటలో గల విజ్ఞాన భారతి పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసామని సమితి అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్ అన్నారు. బుధవారం ఉదయం పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 10వ తేదీ ఉదయం 9 గంటలకు విద్యార్థులు దేశభక్తి గీతాలను ఆలపిస్తారని, ఈ కార్యక్రమంలో పోలీస్ శిక్షణా కళాశాల ప్రిన్సిపల్ కాకుమాను రాజశిఖామణి, తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐ.వి.పి.రాజు, భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు బవిరెడ్డి శివప్రసాదరెడ్డి, భారతీయ విద్యాకేంద్ర విశాఖపట్నం డైరక్టర్ సి.హెచ్.వి.రమణమూర్తి తదితరులు పాల్గొం టారని అన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సి.హెచ్.విమల తదితరులు పాల్గొన్నారు.

# రుణ మాఫీకి మరలా దరఖాస్తులు ఆహ్వానం

## జిల్లా కలెక్టర్ హరిజవహర్‌లాల్

విజయనగరం: ఈనెల 9, 10 తేదీల్లో రైతు రుణ ఉపశమన అర్హత పరిష్కార వేదిక నిర్వహించి మిగిలిపోయిన అర్హత గల రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ ఎం. హరిజవహర్‌లాల్ పేర్కొన్నారు. జిల్లా పరిషత్ సమావేశమందిరంలో చేపట్టనున్న ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి 9వ తేదీన ప్రారంభిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ప్రజాప్రతినిధులతో సమావేశమౌతారని, రైతులతో ముఖాముఖిలో పాల్గొంటారని వివరించారు.

జిల్లాలో మొదటివిడత రుణమాఫీ 2,15,719 మంది రైతుల ఖాతాల్లో 318,15 కోట్లు జమచేయడం జరిగిందని, రెండో విడత 91,059 మంది రైతులకు వారి ఖాతాల్లో 62.87 కోట్లు రూపాయలు, మూడో విడత 70,992డ మంది రైతుల ఖాతల్లో 66.73 కోట్ల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు.

ఇంకా అర్హులైన రైతులు రుణ మాఫీ నుండి మిగిలిపోయారన్న ఉద్దేశ్యంతో రైతు రుణ ఉపశమన అర్హత పరిష్కార వేదిక ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన వివరించారు. 9వ తేదీన విజయనగరం డివిజన్‌కు సంబంధించిన రుణ మాఫీ పొందని రైతులు, 10వ తేదీన పార్వతీపురం డివిజన్‌కు సంబంధించిన అర్హత కలిగి రుణ మాఫీ పొందని రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కరిస్తామని కలెక్టర్ వివరించారు. ఆయా రోజుల్లో ఉదయం 9 గంటల నుండి కార్యక్రమం ఉంటుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## జ్వరాలపై ఆరా

# అప్రమత్తం కండి: డిఎంహెచ్

విజయనగరం: జిల్లాలో అనేక మండలాల్లో సీజనల్ ఫీవర్స్, మలేరియా, డెంగ్యూ ప్రబలాయన్న ప్రచారంతో బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి విజయలక్ష్మి అన్ని ప్రాధిమిక వైద్య కేంద్రాల సిబ్బందితో చర్చించారు. గిరిజన ప్రాంతాల్లో ఎక్కువగా విషజ్వారాల బారిన పడుతున్నారని ఆమె అన్నారు. దీనికి సంబంధించి ప్రభుత్వ వైద్య విద్వాన్ పరిషత్ నుంచి మలేరియా రాకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉంఆలని సూచించారు. ఇప్పటికే వ్యాధులు ప్రబలిన ప్రాంతాల్లో వెంటనే వైద్య సిబ్బంది పర్యటించి తగిన మందుల పంపిణీ చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా గ్రామపంచాయిల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా అవగాహన కల్గించాలని కోరారు. డెంగ్యూ జ్వరాలు, మలేరియా సోకకముందే దోమల నివారణ చేయడం పరిశుభ్రతను పాటించేలా చర్యలు తీసుకోవడం అవసరమని నొకిక చెప్పారు. సిబ్బంది పర్యటనలు, పరిస్థితులపై కూడా చర్చించారు. తగిన సహాయ సహకారం జిల్లా యంత్రాంగం అందిస్తుందని నివారణా చర్యలు ముమ్మర చేయాలని సూచించారు.

# నిలుపుదల పనుల్లో లోక్‌సత్తా పార్టీ

**అన్న కేంటిన్ రద్దు లోక్‌సత్తా విజయం**



విజయనగరం: ఘోషాసుపత్రికలో పందులు, కుక్కలు, యదేచ్ఛగా తిరుగుతున్నాయని, దానికి తోడు అన్న కేంటిన్ ఏర్పాటుచేస్తే ఎలుకలు తదిర కీటకాలవల్ల గర్భిణీలకు,ఆసుపత్రికి వచ్చే వారికి ఇబ్బంది కలుగుతుందని ప్రభుత్వానికి విన్నవించిన మీదట సానుకూలంగా స్పందించి అక్కడ కేంటిన్ రద్దు చేశారని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టిబాబ్జీ తెలిపారు.

కర్నూలు, గుంటూరులలో ఇలాగే ఏర్పాటు చేయగా అక్కడ పిపిల్లను ఎలుకలు, పందులు గాయపర్చడంతో ఆ అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వాని లోక్‌సత్తా తెలిపిందని, పాలకులు వెంటనే స్పందించి అన్న కేంటిన్ అక్కడ రద్దు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమం చేపట్టడంలో పార్టీకి నియోజకవర్గ అధ్యక్షులు అల్లంశెట్టి నాగభూషణం, పార్టీ అధ్యక్షులు మొల్లేటి చిన్నారావు కృషి చేశారని వారిని అభినందించారు.

**మొదటి పేజీ తరువాయి**

## మీకు అండగా నేనుంటా

సమస్యలు చెప్పుకొన్నాడు. తొమ్మిదేళ్ల క్రితం వెల్డింగ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు భవనంపై నుంచి కింద పడి నడుముకు బలమైన గాయమైంది. అప్పటి నుంచి మంచానికే పరిమితమయ్యాను. నాకు తల్లి, భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. రూ. 1500 పింఛను వస్తుండగా, నెలకు రూ.వెయ్యి మందులకే ఖర్చవుతుంది. సొంత స్థలం లేకపోవడంతో రోడ్డు పక్కన తాటాకిల్లు వేసుకుని జీవిస్తున్నాను. ఈ స్థలాన్ని కూడా ఖాళీ చేయాలని చెబుతున్నారు. ఇదే జరిగితే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుంది. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత నా కుటుంబాన్ని ఆదుకోండన్నా అంటూ జగన్‌కు విజ్ఞప్తి చేశాడు.

**సంకల్పధారికి వరుణుడు తోడై..**

సంకల్పం మంచిదైతే పంచభూతాలూ తోడుంటాయంటారు. అందుకు తగ్గట్టే జనహృదయ నేత జగన్‌మోహన్‌రెడ్డి వెళ్లినచోటకు వరుణుడూ తోడై నిలుస్తూ చల్లగా చూస్తున్నాడు. ఆహ్లాదకర వాతావరణంలో.. అలుపెరగకుండా సహాయపడుతున్నాడు. పాదయాత్ర యావత్తూ ప్రజలు భావి పాలకుడికి తోడై నిలుస్తున్నారు. వర్తమానపు విషపు పాలనలో కన్నీటి కథలను వివరిస్తూ.. మన పాలన రావాలన్నా.. రాజన్న రాజ్యాన్ని తలపించాలన్నా అంటూ నినదించారు. మంగళవారం నాటి ప్రజా సంకల్ప యాత్ర శంఖవరం నుంచి ప్రారంభమై రౌతులపూడి వరకూ సాగింది.

**గురుకుల పాఠశాలలో సదుపాయాలు మెరుగుపర్చాలన్నా..**

మల్లవరంలోని గురుకుల పాఠశాలకు మరిన్ని సదుపాయాలు పెంచాలని, నిర్వహణ తీరు బాగాలేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు శృంగవరానికి చెందిన ఎమ్మిలి సీతారత్నం. తన బిడ్డ పాఠశాలలో చదువుతున్నట్టు చెప్పి, పాఠశాల నిర్వహణ సమస్యల వల్ల క్రమశిక్షణ లోపించిందని, పాఠశాల మెరుగుదలకు కృషి చేయాలని జగన్‌ను కోరారు.


**అనారోగ్యంతో ఉన్నా.. కనికరం లేదయ్యా..**

తన భర్త అనారోగ్యంతో బాధపడుతున్నా కనికరం లేకుండా టీడీపీ నేతలు పింఛను తొలగించారని బంగారయ్యపేటకు చెందిన కుర్ర చక్రమ్మ జగన్ వద్ద వాపోయింది. పాదయాత్రలో జగన్‌ను కలిసి సమస్య వివరించింది. తన భర్త సత్యనారాయణకు వైఎస్ హయాంలో రూ.200 పింఛను వచ్చేదని, 2014లో వైఎస్సార్ సీపీకి ఓటు వేశామనే కక్షతో అన్యాయంగా దానిని తొలగించారని తెలిపింది. ఏడేళ్ళుగా కిడ్నీ సమస్యతో బాధపడుతున్నారని, అయినప్పటికీ కనికరించకుండా పింఛను తొలగించారని, వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత తన భర్తకు పింఛను మంజూరు చేసి ఆదుకోవాలని కోరింది.

# ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలకు రంగం సిద్ధం



అటవీ హక్కుల చట్టం కింద పట్టాల పంపిణీ చేస్తారని ఆయన తెలి పారు. ఈ వేడుకల్లో భాగంగా గిరిజనుల అటవీ హక్కుల చట్టం క్రింద సుమారు 5వేలమంది గిరిజను లకు 13వేల 186 ఎకరాల విస్తీర్ణానికి సంబంధించిన పట్టాలను ముఖ్యమంత్రి పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. రూ.259.44 కోట్ల అంచనా విలువైన ఆర్‌అండ్‌బి ప్రధాన రహదారుల విస్తరణ, 283 సీసీ రోడ్లు, రెండు పంచాయితీ భవనాలు, 31 కమ్యూనిటీ భవనాలు నిర్మాణ పనులకు మరియు అరకువేలీలో ఈట్ స్ట్రీట్, ట్రైబల్ బజార్ నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తున్నట్లు తెలిపారు. ఏజన్సీలో నెట్‌వర్క్ కనెక్టివిటీ పెంచే 32 జియో టవర్లను కూడా ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ప్రారంభిస్తున్నారన్నారు. అదేవిధంగా పలు అభివృద్ధి కార్యక్రమాల అమలుకై కేరళాకు చెందిన సెంట్రల్ ప్లాంటేషన్ క్రాప్స్ రీసెర్చ్ సంస్థతో కూడా ఒప్పందం కుదుర్చుకోనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర వేడుకలుగా నిర్వహిస్తున్న ఈ ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలకు ఏజెన్సీలోని గిరిజనులు అంతా హాజరై విజయవంతం చేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.



# అంగన్వాడీ కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం టీడీపీకే సాధ్యం

## చోడవరం ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్.రాజు



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న అంగన్వాడీలు

రోలుగుంట : అంగన్వాడీ కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం టీడీపీకే సాధ్యమని చోడవరం ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్.రాజు తెలిపారు. బుధవారం రోలుగుంట మండల పరిషత్ కార్యాలయంలో సిడిపిఒ ఎం.శ్రీకళతో పాటు మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు ఆయనకు ఘనంగా సన్మానం చేశారు. ఎంపిపి, జెడ్పీటీసీ చేతులతో దుశాలువతో ఆయనకు సన్మానం చేయించారు. కొమరవోలు కృష్ణవేణి, శరభవరం మణి పూలమాలలతో సత్కరించారు. బుచ్చంపేట గ్రామానికి చెందిన మంగ, రోలుగుంట కేంద్రానికి చెందిన జగదా, పాపంపేట రమణమ్మ తదితరులు మెమోంటోను ఆయనకు అందజేశారు. అనంతరం ఆయనకు స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని తాను ముఖ్యమంత్రితో మాట్లాడి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని తాను కూడా కోరుతున్నానన్నారు. వారి సేవలు ప్రజలకు ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు, ఎంపిపి, జెడ్పీటీసీ, టీడీపీ మండల అధ్యక్షులు చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# బాక్సైట్ తవ్వకాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తాం

నర్సీపట్నం : విశాఖజిల్లా ఏజెన్సీలో జెర్రెలలోని బ్లాక్ 1, 2, 3, 8లతో పాటు గూడెంకొత్తవీధిలో ఉన్న బాక్సైట్ బ్లాక్‌లలో ఉన్న నిక్షేపాలు తవ్వడానికి ప్రభుత్వం అనుమతులు ఇస్తే సిపిఐ గిరిజనులను సమీకరించి ఉద్యమానికి వెనుకాడబోమని సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ హెచ్చరించారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర గనులశాఖా సహాయ మంత్రి హరిభాయ్ పార్ధీబాయిచౌదరి నాల్కో సంస్థ ఏజెన్సీలో అల్యూమినియం రిఫైనరీ కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేసేందుకు అక్కడ నిల్వ ఉన్న బాక్సైట్ గనులు తవ్వేందుకు అనుమతి కోరుతూ 2017లో దరఖాస్తు చేసుకుందని, పార్లమెంట్‌లో చెప్పడం వెనుక గిరిజనుల జీవితాలతో ఆదుకోవడమేనని ఇటువంటి చర్యలను సిపిఐ తీవ్రంగా ఖండిస్తుందన్నారు.



మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ

వేల సంవత్సరాల చరిత్ర కలిగిన ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసుల జీవితాలు ముడిపడి ఉన్నా యన్నారు. వారి బాక్సైట్ పేరిట గునపాలు దింపాలనుకోవడం నిజంగా గిరిజనాన్ని మొత్తానికి హతమార్చడమేనని అన్నారు.

గిరిజనుల జీవితాలను అతలాకుతం చేసే బాక్సైట్ తవ్వకాల ప్రయత్నాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మాకిరెడ్డి రామునాయుడు, గురుబాబు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మేకా సత్యనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి శివలంక కొండలరావు, రూరల్ సెక్రటరీ శ్రీరామ్మూర్తి, పాడి లోవరాజు తదితరులు పాల్గొన్నారు.




# ఉపాధ్యాయుల సత్యాగ్రహ దీక్షలు

నర్సీపట్నం : సిపిఎస్ బాధితులకు ఉపశమనం కల్పించుటకు గాను క్విట్ సిపిఎస్ సత్యాగ్రహ దీక్షకు పిఆర్‌టియు సంఘం పిలుపు మేరకు బుధవారం నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం ఎదురుగా క్విట్ సిపిఎస్ సత్యాగ్రహ దీక్షలను చేపట్టారు. ఈ దీక్షలో నర్సీపట్నం మండలానికి చెందిన పిఆర్‌టియు ఉపాధ్యా యులు, సిపిఎస్ ఉపాధ్యాయులు సుమారు వంద మంది వరకు పాల్గన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం పిఆర్‌టియు అధ్యక్షులు ఎ.వరహాలనాయుడు, జనరల్ సెక్రటరీ జివి.రమేష్, నాయకులు ఎంఎస్.ప్రసాద్, అల్లు అప్పారావు, బివి.రమణ, ఎల్.సుబ్రహ్మణ్యం, సిపిఎస్ నాయకులు డివిఆర్‌మూర్తి, జి.దేముడు తదితరులు పాల్గొన్నారు.


# ఏడాదంతా గాంధీ ఉత్సవాలు

ధార్వాడ : మహాత్ముడి 150వ జయంత్యుత్సవం సందర్భంగా ఏడాది పొడవునా కార్యక్రమాల్ని నిర్వహించాలని నిర్ణయించినట్లు 'రంగాయణ' సంచాలకుడు ప్రమోద్ శిగ్గాంవ్ వెల్లడించారు.

ఆయన ఇక్కడ విలేకరులతో మాట్లాడారు. మహాత్ముడి జీవితాన్ని ఈ తరంవారికి తెలియ చెప్పే ఉద్దేశ్యంతో కార్యక్రమాల్ని రాష్ట్ర వ్యాప్తంగా ప్రదర్శిస్తారు. ఇందుకోసం 30 మంది కళాకారులు గత నెలరోజులుగా శిక్షణ తీసుకుంటున్నారని తెలిపారు. తొమ్మిదిన కర్ణాటక విశ్వవిద్యాలయంలో మంత్రి జయ మాల ఈ కార్యక్రమాన్ని ప్రారం భిస్తారని తెలిపారు.

కళాకారులు రెండు బృందా లుగా ఏర్పడి రాష్ట్ర వ్యాప్తంగా ప్రదర్శనలిస్తారు. విలేకరుల సమావేశంలో జిల్లా పంచాయతీ సీఈఓ స్నేహాల్, ఉప కమిషనరు రేణుకా సుకుమారన్ తదితరులు పాల్గొన్నారు.

# మూడు దూడలను ఈనిన ఆవు



సేలం : ఒకేసారి మూడు దూడలను ఆవు ఈనింది. మేట్టూర్ సమీపంలో ఉన్న కొళత్తూర్ పుదువెలమంగలానికి చెందిన రైతు మణి ఆవులను పెంచుతుంటారు. అందులో ఓ ఆవు ఒకే కాన్పులో మూడు దూడలను ఈనింది. ఇప్పటి వరకు ఒకటి, రెండు దూడలను మాత్రమే ఈనే ఆవులను చూడడం జరిగింది. మూడు దూడలు పుట్టాయన్న విషయం తెలుసుకున్న గ్రామస్థులు అవు, దూడలను చూడడానికి తరలివచ్చారు.

# ర్యాగింగ్ రహితంగా ఏయూ

## వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు




ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఆంధ్రవిశ్వ విద్యాలయాన్ని ర్యాగింగ్ రహితంగా పూర్తిస్థాయిలో తీర్చిదిద్దడం జరుగుతోందని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. బుధవారం ఉదయం ఏయూ అసెంబ్లీ మందిరంలో ర్యాగింగ్ దుష్పరిణామాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్సిటీలో ర్యాంగింగ్ సంఘటలను జరగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. నిరంతర అవగాహన, పర్యవేక్షణతోనే ఇది సాధ్యపడిందన్నారు. సీనియర్ సివిల్ జడ్జి ఎస్.దామోదర రావు మాట్లాడుతూ విద్యార్థుల ఆశయాలను ర్యాగింగ్ త్రుంచి వేస్తోందన్నారు. కొన్ని సందర్భాలలో ర్యాగింగ్ విద్యార్థుల మరణానికి సైతం కారణం అవుతోందన్నారు. ర్యాగింగ్ నిషేధాన్ని తెలిపే బోర్డులు ప్రతీ విభాగంలో ఏర్పాటు చేయాలన్నారు. ప్రవేశాల సమయంలో విద్యార్థులకు ర్యాగింగ్ నిషేధంపై అవగాహన కల్పించాలన్నారు. అధ్యాపకుల నిరంతర పర్యవేక్షణ ఎంతో అవసరమన్నారు. హాస్టల్ వార్డెన్‌లు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. ర్యాగింగ్‌కు పాల్పడే విద్యార్థులను విద్యాసంస్థ నుంచి తొలగించడం, సస్పెండ్ చేయడంతో పాటు కఠిన శిక్షలు విధించడం జరుగుతుందన్నారు. తూర్పు ఏసిపి ఏ.నరసింహ మూర్తి మాట్లాడుతూ ర్యాగింగ్‌కు పాల్పడితే ఆరు నెలల నుంచి పది సంవత్సరాల జైలు శిక్ష పడే అవకాశం ఉందన్నారు. ర్యాగింగ్ నిషేధించబడిందని, దీనికి దూరంగా ఉండాలన్నారు. సైబర్ మోసాల బారిన పడకుండా యువత జాగ్రత్త వహించాలన్నారు. వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య కె.నిరంజన్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయాలలో ర్యాగింగ్ నిషేధంపై యూజీసీ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందన్నారు. విద్యార్థులు నాగరికులుగా నడచుకుండా ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలన్నారు. సీడిసి డీన్ ఆచార్య పి.హరి ప్రకాష్ మాట్లాడుతూ ర్యాగింగ్‌కు పాల్పడి విద్యార్థులు తమ భవిష్యత్తును నాశనం చేసుకోరాదన్నారు. విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య జి.సుధాకర్ మాట్లాడుతూ ర్యాగింగ్ జరగకుండా తీసుకుంటున్న చర్యలను తెలియజేశారు. నిరంతరం అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.గాయిత్రి దేవి, పాలక మండలి సభ్యులు ఆచార్య ఎం.ప్రసాద రావు, ప్రిన్సిపాల్స్ ఆచార్య టి.వినోద రావు, ఆచార్య ఆర్.శివ ప్రసాద్, వైజాగ్ జర్నలిస్ట్ ఫోరం అద్యక్షులు గంట్ల శ్రీనుబాబు తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో పెద్దసంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పర్యటించిన జనసేన నాయకులు సీతారాం

- కొండుపాలెంలో విద్యార్దులకు సైకిళ్లు పంపిణీ
- ఊడేరులో పేదలకు 40 సిమ్మెంట్ బస్తాలు పంపిణీ





అనకాపల్లి : జనసేన పార్టీ సిద్దాంతాలను ప్రజలకు చేరువ చేస్తూ ప్రజల సమస్యలను అడిగితెలుసుకుని ప్రజల సమస్యలను పరిష్కారం చేసే దిశగా జనసేన నాయకులు సీతారాం అడుగులు వేస్తున్నారు. మండలంలో ఊడేరు, మామిడి పాలెం, పాపయ్యపాలెం, సంతపాలెం, కొండుపాలెం, సిహెచ్ఎన్ అగ్రహారం, కోడూరు భూపతిపాలెం, తదితర గ్రామాల్లో ఆయన పర్యటించారు.

స్దానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పేదలకు జనసేన పార్టీ అండగా ఉంటుందని బరోసా ఇచ్చారు.

ప్రజా సమస్యలకు స్పందిస్తూ తనదైన నిరుపేదలకు తన శైలిలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బుధవారం కొండుపాలెం పర్యటించిన ఆయన గ్రామంలోని ముగ్గురు పేద విద్యార్దులకు తన సొంత ఖర్చుతో సైకిళ్లు కొనుగోలు చేసి పంపిణీ చేసారు. అలాగే ఊడేరులో వర్షాలకు తమ ఇళ్లు కారిపోతు న్నాయని పలువురు తమ సమస్యను విన్నవించు కున్నారు.

పరిస్తితి అర్దం చేసుకున్న సీతారాం స్పందించి వెంటనే 40 సిమెంట్ బస్తాలను ఉచితంగా బాదితులకు పంపిణీ చేసారు. వారి కళ్లలో ఆనందం నింపారు.

ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నవజీవన్ ఆశ్రమంలో వైసీపీ నాయకుని పుట్టినరోజు వేడుకలు

భీమునిపట్నం : మంచి మనసున్న వ్యక్తి, మానవతావాది వైఎస్సార్ సిపి నాయకులు వెంపాడ శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు భీమిలి నవజీవన్ ఆశ్రమం లో అనాథ పిల్లల మధ్య ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా వుయ్ కేర్ యు సంస్థ ఇన్ ఛార్జ్ వెంపాడ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మా వుయ్ కేర్ యు సంస్థకు అన్ని విధాల సహాయ సహ కారాలు అందిస్తూ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న పిల్లలకు మంచి మార్కుల కోసం స్పెషల్ క్లాసులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

**37వవార్డు పరిధిలో గల పెదకొత్తూరు గ్రామంలో నివసిస్తున్న నోట్ల అంజలి అను మహిళ చనిపోయారు. 37వవార్డు తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు మరియు రాష్ట్ర గొర్రెల మేకల ఫెడరేషన్ డైరెక్టర్ గంకల అప్పారావు స్వయంగా వారి ఇంటివద్దకు వెళ్లి చనిపోయిన నోట్ల అంజలికి వచ్చిన చంద్రన్న బీమా డబ్బులు 5000/-(ఐదువేల రూపాయలు) నోట్ల అంజలి కుటుంబ సభ్యులకు ఇచ్చారు. మిగిలిన బీమా మొత్తమును త్వరలోనే వారి ఖాతాకి జమ అయ్యేలా చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య మిత్ర, మోర్త రాజారావు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.**



## చంద్రన్న పెళ్ళికానుక అందజేత



భీమునిపట్నం : తగరపువలస జోన్ సి.జి.ఎం వెల్ ఫేర్ సెంటర్ లో దొమ్మేటి భారతి రత్నం బాసిన సతీష్ లకు వివాహం చేసు కుంటున్న దంపతులకు చంద్రన్న పెళ్ళికానుక ముప్పయి ఐదు వేల రూపాయుల బాండ్ ను తగరపువలస డివిజన్ టీడీపీ అధ్యక్షులు కొప్పల రమేష్ అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ చంద్రన్న పెళ్ళికానుక పేదలకు వరం లాంటి దని అన్నారు.



*రాజమహేంద్రవరం సిటి:ఈనెల 28 వ తేదీన గుంటూరులో జరగబోయే మైనారిటీ మహసభకు సంబంధించి పోస్టర్ రిలీజ్ చేసి మహసభకు రాజమహేంద్రవరం సిటి నియోజకవర్గం నుండి భారిగా మైనారిటీ నాయకులు తరలి రావాలని ఎమ్ ఎల్ సి ఆదిరెడ్డి అప్పారావు పిలుపునిచ్చారు... ఆదిరెడ్డి అప్పారావు గారు టీడీపీ యువ నాయకులు ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం మైనారిటీల అభివృద్ధికి పెద్దపీట వేసిందని.. చంద్రబాబు నాయుడు రాష్ట్రం ఆర్దికంగా ఇబ్బందులలో ఉన్నప్పటికీ సంక్షేమ పధకాల అమలుకి శ్రమిస్తున్నరని అన్నారు... ఈ కార్యక్రమంలో యమ్.డి చాన్ బాషా , హాబీబుల్లా ఖాన్,షెక్ సుభాన్,మహబూబ్ జాని,మహబూబ్ ఖాన్,ఎస్.ఏ. కరీం,వివిధ మసీదులో అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.*

## చోరీ బైకులు స్వాధీనం

# ముగ్గురు నిందితులు అరెస్టు



భీమునిపట్నం : స్థానిక పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో క్రైం డీసీపీ ఏ.ఎస్.దామోదర్ మాట్లాడుతూ మోటారు బైక్ లు దొంగిలించి అమ్ముకుంటున్న ముఠా సభ్యులలో ముగ్గిరిని భీమిలి పోలీసులు అరెస్ట్ చేసి వారి వద్ద నుండి సుమారు పదిహేను లక్షల రూపాయల విలువైన పద్నాలుగు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. వీటిలో హోండా యాక్టివాలు ఆరు రాయల్ ఎన్ఫీల్డ్ బైక్ లు ఆరు, పల్సర్ ఒకటి, డ్యూక్ బైక్ ఒకటి వున్నాయి. స్థానిక, బ్యాంక్ కాలనీకి చెందిన కొల్లేటి శ్రావణ్ కుమార్, కారిశెట్టి పైడిరాజు చెడు అలవాట్లకు బానిసలై బైక్ దొంగతనాలకు పాల్పడుతున్నారని, శ్రావణ్ కుమార్ కదలికలపై అనుమానం కలిగి పోలీసులు నిఘా పెట్టి మంగళవారం శ్రావణ్ కుమార్ ను భీమిలి నుండి తగరపువలస వెళ్లే రోడ్డులో బైక్ తో సహా అదుపులోకి తీసుకొని విచారించారు. ఈ ముఠాలో కారిశెట్టి పైడిరాజు, పల్లి రవీంద్ర కుమార్, సీలరాపు నవీన్, పాణిగ్రాహి నవీన్ అలియాస్ పప్పు, సాయి రవి కిరణ్ సభ్యులని తెలిపాడని. ఈ ముఠా సభ్యులు ఎంవిపి, భీమిలీ, ఎయిర్ పోర్ట్, ఆరిలోవ, విజయనగరం ప్రాంతాలలో దొంగిలించిన మోటారు ద్విచక్ర వాహనాలను విజయనగరంలో బైక్ మెకానిక్ పల్లి రవీంద్ర కుమార్ కు అమ్ముతుంటారని, వాటిని బైక్ మెకానిక్ రవీంద్ర కుమార్ వాటి పరికరాలు మార్చివేసి ఇతరులకు అమ్మేవాడని తెలిపారు.

వీరిలో కొల్లేటి శ్రావణ్ కుమార్, కారిశెట్టి పైడిరాజు, బైక్ మెకానిక్ పల్లి రవీంద్ర కుమార్ లను అరెస్ట్ చేశామని, మిగతా వారిపై గతంలో కొన్ని కేసులు ఉన్నాయని, వారిని త్వరలోనే అరెస్ట్ చేస్తామని అన్నారు . ఈ ముఠా సభ్యులను చాకచక్యంతో పట్టుకున్న క్రైమ్ ఇన్ స్పెక్టర్ ఆర్.సత్యనారాయణ, భీమిలీ క్రైమ్ ఎస్.ఐ కె.మధుసూదనరావు, హెడ్ కానిస్టేబుల్ ఎస్.జి.రెడ్డి, కానిస్టేబుళ్లు కుమార్, జి.రమేష్ లను డిఎస్పీ దామోదర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ బీవీఎస్ నాగేశ్వరరావు, క్రైమ్ సి.ఐ సత్యనారాయణ, భీమిలి సి.ఐ బాల సూర్యారావు, పాల్గొన్నారు.


## మిలటరీ ఇంజనీర్ సర్వీసెస్

ఇ-టెండరు కోరుతూ ప్రకటన

**1. గారిస్న్ ఇంజనీర్ (యుటిలిటీ-2) మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్, ఇండస్ట్రీయల్ ఎస్టేట్ (పిఓ), 104 ఏరియా, విశాఖపట్నం - 530007** వారు దిగువ ఇచ్చిన వివరాల ప్రకారం పనుల కొరకు ఎంఇఎస్‌లోని అర్హతా ప్రమాణాలు నెరవేరుస్తూ ఇతర ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న జాబితాలో గల/జాబితాలో లేని కాంట్రాక్టర్లు మరియు ఎంఇఎస్‌లోని అర్హత గల జబితాలో కాంట్రాక్టర్ల నుండి వెబ్‌సైట్: www.eprocuremes.gov.in ద్వారా ఇ-టెండర్లను కోరుతున్నారు.

| క్ర. సం | పనిపేరు | టెండరు ఐడి | అంచనా ధర, క్లాస్ మరియు కేటగిరి | ధరావత్తు సొమ్ము | టెండరు రకం | నెలలో పూర్తి కాలం | బిడ్డు పద్ధతి | ఇ-టెండరు ప్రమురణ |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 1. | జిఇ(యు-2) (వి) యొక్క ఎజిఇ ఇ/ఎం నెం.2 పరిధిలో తాజా నీటి ట్రీట్‌మెంట్ పరికరములు అనగా క్లోరోనోమ్ ప్లాంటులు మరియు డోసింగ్ వ్యవస్థలపై మరమ్మతులు/పునరుద్ధరణ/భర్తీ మరియు నిర్వహణ మరియు ఎన్ఎడి, బివి యార్డు, ఐఎన్ఎస్ విశ్వకర్మ, డిఎస్సి, ఎన్ఎడి కాలనీ, ఐఎన్ఎస్ డేగ, ఐఎన్‌హెచ్ఎస్ కళ్యాణి & టిఆర్ఎస్-2 పంపుహౌస్‌ల వద్ద మిగతా ఇతర పనులు. | 2018_ఎంఇఎస్_206999_1 | 48.00 లక్షలు క్లాస్ 'డి' మరియు క్యాటగిరి 'ఎ(ii)' | రూ. 96,000/- | ఐటం ధర | 06 నెలలు | ఒకే వేదిక రెండు కవర్ పద్ధతిలు | 27 ఆగష్టు 2018 లేదా తరువాత |
| 2. | జిఇ(యు-2) (వి) యొక్క ఎజిఇ ఇ/ఎం నెం.2 పరిధిలో పాత తుప్పుపట్టిన యు/ఎస్ సిఐ/డిఐ/ఎమ్ఎస్/జిఐ నీళ్ళ పైపు లైన్ల మరమ్మతులు/భర్తీ మరియు ఐఎన్ఎస్ డేగ వద్ద నిర్ధిష్ట ఇతర ఇ/ఎమ్ పనులకై మరమ్మతులు. | 2018_ఎంఇఎస్_207001_1 | 48.00 లక్షలు క్లాస్ 'డి' మరియు క్యాటగిరి 'ఎ(ii)' | రూ. 96,000/- | ఐటం ధర | 06 నెలలు | ఒకే వేదిక రెండు కవర్ పద్ధతిలు | 27 ఆగష్టు 2018 లేదా తరువాత |
| 3. | జిఇ(యు-2) (వి) యొక్క ఎజిఇ ఇ/ఎం నెం.2 పరిధిలో ఆర్ఎక్యూఎలు పంపుహౌస్ టవర్ ప్రాంతపు నీటి సరఫరా బ్రేక్‌డౌన్ చూచుకొనుట మరియు నిర్వహణ సహా మరమ్మతులు/భర్తీ మరియు ఇతర సంబంధిత ఇ/ఎవమ్ పనులు | 2018_ఎంఇఎస్_207002_1 | 48.00 లక్షలు క్లాస్ 'డి' మరియు క్యాటగిరి 'ఎ(ii)' | రూ. 96,000/- | ఐటం ధర | 06 నెలలు | ఒకే వేదిక రెండు కవర్ పద్ధతిలు | 27 ఆగష్టు 2018 లేదా తరువాత |
| 4. | జిఇ(యు-2) (వి) యొక్క ఎజిఇ ఇ/ఎం నెం.2 పరిధిలో మ్యానింగ్ కొరకు ఔట్‌సోర్సింగు మరియు పి-5 భవనము వద్ద అగ్నిమాపక వ్యవస్థ, తాజా నీటి పంపుహౌస్‌లు మరియు ఐఎన్ఎస్ డేగ వద్ద ఆర్ఎక్యూఎల పంపుహౌస్‌ల కార్యచరణ. | 2018_ఎంఇఎస్_207003_1 | 48.00 లక్షలు క్లాస్ 'డి' మరియు క్యాటగిరి 'ఎ(ii)' & 'సి(vi)' & డి(v) | రూ. 96,000/- | ఐటం ధర | 06 నెలలు | ఒకే వేదిక రెండు కవర్ పద్ధతిలు | 27 ఆగష్టు 2018 లేదా తరువాత |
| 5. | జిఇ(యు-2) (వి) యొక్క ఎజిఇ ఇ/ఎం నెం.2 పరిధిలో మ్యానింగ్ ఔట్‌సోర్సింగ్ మరియు అగ్నిమాపక వ్యవస్థ, తాజా నీటి పంపు హౌస్‌లు ఐఎన్ఎస్ కళ్యాణి ఇన్‌లివింగ్ కాంప్లెక్సులు మరియు ఎబిఇ పార్కు ప్రాంతంలో మరుగు/డ్రైనేజీ పంపుహౌస్‌ల కార్యాచరణ మరియు ఇతర ఎమ్ఐఎస్ పనులు. | 2018_ఎంఇఎస్_207005_1 | 48.00 లక్షలు క్లాస్ 'డి' మరియు క్యాటగిరి 'ఎ(ii)' & 'సి(vi)' & డి(v) | రూ. 96,000/- | ఐటం ధర | 06 నెలలు | ఒకే వేదిక రెండు కవర్ పద్ధతిలు | 27 ఆగష్టు 2018 లేదా తరువాత |
| 6. | జిఇ(యు-2) (వి) యొక్క ఎజిఇ ఇ/ఎం నెం.2 పరిధిలో డిజి సెట్లు, అగ్నిమాపక నెట్‌వర్కులకు మరమ్మతులు/నిర్వహణ మరియు 350-351 హ్యాంగర్ వద్ద మిగతా ఇతర పనులు. | 2018_ఎంఇఎస్_207007_1 | 48.00 లక్షలు క్లాస్ 'డి' మరియు క్యాటగిరి 'ఎ(ii)' & 'సి(vi)' | రూ. 96,000/- | ఐటం ధర | 06 నెలలు | ఒకే వేదిక రెండు కవర్ పద్ధతిలు | 27 ఆగష్టు 2018 లేదా తరువాత |

గమనిక: పూర్తి వివరాల కొరకు వెబ్‌సైట్స్ www.mes.gov.in మరియు www.eprocuremes.gov.in చూడగలరు.

సం/- (అనిల్ కుమార్ యాదవ్, ఐడిఎస్ఇ)
ఇఇ
గారిసన్ ఇంజనీర్ (యు-2)(వి)

**davp 10102/11/0698/1819**

# విజయభాను

## సంపాదకీయం

## కరుణ మరణం తీరని లోటు

ద్రవిడోద్యమం అందించిన మహానేత, ఐదుసార్లు ముఖ్యమంత్రి పదవిని అధిష్ఠించిన పరిపాలనా దురంధరుడు, రాజకీయ చతురుడు కరుణానిధి మరణం దేశ రాజకీయాలకు తీరని లోటు. విద్యార్థి దశలోనే ఉద్యమాలకు ఊపిరిలూదిన కరుణానిధి బహుముఖ ప్రజ్ఞాశీలి. చిరుప్రాయంలోనే సాహిత్యం, కళలపై ఆసక్తిని ప్రదర్శించారు. పద్నాలుగవ ఏటనే సామాజిక ఉద్యమాలలో ఉరకలేశారు. ద్రవిడ ఉద్యమం స్వాభిమానానికి, తద్వారా వ్యక్తిత్వ వికాసానికి పెద్దపీట వేసింది. కరుణానిధి ద్రవిడోద్యమంలో భాగంగా మొట్టమొదలు విద్యార్థి విభాగాన్ని నెలకొల్పి తోటి విద్యార్థులలో రచనా కౌశలాన్ని నూరిపోశారు. ఉద్యమానికి సంఘసేవను పర్యాయపదంగా మార్చారు. తమిళనాడులోని కళ్ళగూడి పారిశ్రామిక నగరం పేరును పారిశ్రామిక వేత్త పేర దాల్మియాపురంగా మార్చినప్పుడు, ఉత్తర భారత ఆధిపత్యానికి వ్యతిరేకంగా డీఎంకే ఉద్యమం సాగించింది. ఈ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న కరుణానిధి అరెస్టయ్యారు. తమిళనాడు రాజకీయాల్లో ఇదొక మూలమలుపు. సాహిత్యంలో ఉన్న అభిరుచి మూలంగా కరుణానిధి ప్రగతిశీల సామాజిక భావాలను, రాజకీయ సిద్ధాంతాలను ప్రచారం చేయడానికి రచయితగా మారారు. రచనాభిలాష ఆయనను సినీ రంగంవైపు నడిపించినా రాజకీయ- సామాజిక ఉద్యమాలకు ఏనాడూ దూరం కాలేదు. ఆయన ప్రగతిశీల భావాలు స్క్రిప్టులుగా మారి సినిమాల విజయానికి తోడ్పడ్డాయి. శివాజీ గణేశన్, ఎంజీఆర్ తదితరులు సినీరంగంలో నిలదొక్కుకోవడానికి కారణం ఆయా పాత్రలకు ఆయన స్క్రిప్టు అందించిన జవజీవాలే. కమ్యూనిస్టు రాజకీయాలను మించి ద్రవిడ ఉద్యమం భారత రాజ్యానికి సవాలు విసిరిన కాలమది. ఉత్తర దేశ ఆర్యుల అధిపత్యాన్ని తిరస్కరించి దక్షిణాది రాష్ట్రాలు వేరే దేశంగా విడిపోవాలనే సిద్ధాంతం ముందుకు వచ్చింది. ఇ.వి. రామసామి (పెరియార్) నేతృత్వంలోని ద్రవిడ కళగం తీవ్రమైన భావజాలం ఎంతో కాలం నిలువలేదు. ఎన్నికలకు దూరంగా ఉండాలనే వాదన కూడా అనేక మంది ఉద్యమకారులకు నచ్చలేదు. పెరియార్‌తో విభేదించిన అన్నాదురై డిఎంకెను స్థాపించారు. రాజ్యాంగ బద్ధంగా, భారత్‌లో భాగంగా ఉంటూనే తమిళదేశ హక్కుల కోసం పోరాడే రాజకీయపార్టీగా డీఎంకే చరిత్ర సృష్టించింది. రాజాజీ హిందీని పాఠశాలలో తప్పనిసరి సబ్జెక్టుగా ప్రవేశపెట్టినప్పుడు తమిళనాడులో ఆందోళన భగ్గుమన్నది. హిందీ వ్యతిరేక ఉద్యమంలో కరుణానిధి చురుకైన పాత్ర పోషించారు. డీఎంకే అధికారికంగా ఈ ఉద్యమాన్ని నిర్వహించనప్పటికీ, ఈ పార్టీ ని ఉద్యమం నుంచి విడదీసి చూడలేము. ఈ ఉద్యమమే ఆ తరువాత ఎన్నికలలో డిఎంకెను అధికారానికి తెచ్చింది. ఒక రాష్ట్రంలో పూర్తి మెజారిటీతో కాంగ్రెసేతర పార్టీ అధికారానికి రావడం ఆనాడు సంచలనం సృష్టించింది. డీఎంకే అధికారానికి రావడంతో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రెండేండ్లకే అన్నాదురై అనారోగ్యంపాలై మరణించారు. ఆయన తరువాత కరుణానిధి ముఖ్యమంత్రి బాధ్యతలు స్వీకరిం చారు. ఆనాటి నుంచి ముఖ్యమంత్రిగా ఉన్నా, ప్రతిపక్ష నేతగా ఉన్నా తమిళ రాజకీయాలలోనే కాదు, దేశ రాజకీయాలలోనూ ఆయన స్థానం విస్మరించలేనిది. బ్యాంకుల జాతీయీకరణ, రాజభరణాల రద్దు వంటి ఇందిరాగాంధీ ప్రగతిశీల విధానాలకు మద్దతు ఇచ్చిన కరుణానిధి ఆ తరువాత కాలంలో ఒక ముఖ్యమంత్రిగా ఉంటూ కూడా ఎమర్జెన్సీని వ్యతిరేకించారు. దీంతో ఇందిరా గాంధీ ఆయన ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేశారు. ఆ తరువాత చాలా కాలం అధికారానికి దూరంగా ఉన్నా, డీఎంకే రాజకీయ పునాది మాత్రం దెబ్బతినలేదు. కరుణానిధి 1969లో మొదటిసారి ముఖ్యమంత్రి అయినప్పుడు ప్రతిపక్ష సభ్యుడు ఒకరు ఇది థర్డ్ రేటెడ్ ప్రభుత్వమని విమర్శించాడు. కరుణానిధి చటుక్కున తమది ఫోర్త్ రేటెడ్ (నాలుగవ వర్ణం - శూద్ర) ప్రభుత్వమని బదులిచ్చారు. 1962లో చైనా యుద్ధం తరువాత మారిన పరిస్థితులలో, రాజకీయంగా ద్రవిడోద్యమం వేర్పాటువాదాన్ని విడిచిపెట్టినా, సామాజిక సిద్ధాంతాన్ని మాత్రం ఏనాడూ వదులుకోలేదు. తమిళనాడులో పెల్లుబికిన స్వాభిమాన ఉద్యమం పునాదిగా ద్రవిడ రాజకీయ వృక్షం వేళ్ళూనుకున్నది. ఆనాటి నుంచి దేశ రాజకీయాలలో తమిళ రాజకీయాలు తమ వైవిధ్యాన్ని నిలబెట్టుకుంటూనే ఉన్నాయి. దశాబ్దాలు గడిచినా దేశంలో ఎన్ని ప్రభంజనాలు వీచినా జాతీయ పార్టీలు ఇప్పటికీ తమిళనాడులో కాలు మోపలేక పోతున్నాయి. సబ్సిడీ బియ్యం వంటి సంక్షేమ పథక మూలాలు ద్రవిడోద్యమంలో ఉన్నాయి. నేటి సమాఖ్య వాదనకు తమిళనాడు గట్టి పునాది వేసింది. ఈ ద్రవిడ రాజకీయం తమిళజాతి భావనకు తాత్విక పునాదిని అందించింది.

## అనుష్క శర్మ... టీమిండియా వైస్ కెప్టెనా?

### సామాజిక మాధ్యమాల్లో బీసీసీఐపై అభిమానుల ఆగ్రహం



లండన్: భారత క్రికెట్ జట్టు సారథి విరాట్ కోహ్లీ భార్య, బాలీవుడ్ నటి అనుష్క శర్మతో పాటు, బీసీసీఐపై నెటిజన్లు మండిపడుతున్నారు. అనుష్క ఏమైనా టీమిండియా వైస్ కెప్టెనా అంటూ ప్రశ్నలు సంధిస్తున్నారు. తాజాగా బీసీసీఐ ఓ ఫొటోను పంచుకోవడమే ఇందుకు కారణం. ఇంతకీ బీసీసీఐ పంచుకున్న ఆ ఫొటో ఏంటా? అని ఆలోచిస్తున్నారా. ప్రస్తుతం కోహ్లీ నాయకత్వంలోని టీమిండియా ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్ కోసం ఇంగ్లాండ్‌లో పర్యటిస్తోన్న సంగతి తెలిసిందే. బాలీవుడ్ నటి అనుష్క కూడా కోహ్లీతో కలిసి అక్కడే ఉంది. లండన్‌లోని లార్డ్స్ మైదానంలో భారత్-ఇంగ్లాండ్ మధ్య గురువారం రెండో టెస్టు ప్రారంభంకానుంది. ఈ నేపథ్యంలో లండన్ చేరుకున్న టీమిండియా ఆటగాళ్లు ప్రాక్టీస్‌లో పాల్గొన్నారు. అనంతరం ఆటగాళ్లు ప్రత్యేక ఆహ్వానం మేరకు లండన్‌లోని భారత హైకమిషన్ కార్యాలయాన్ని సందర్శించారు. ఆటగాళ్లు, మేనేజ్‌మెంట్‌తో కలిసి అనుష్క కూడా వెళ్లింది. కార్యాలయం ఎదుట అందరూ కలిసి దిగిన ఫొటోను బీసీసీఐ ట్విటర్ ద్వారా పంచుకుంది. ఈ ఫొటోలు అనుష్కను చూసి అభిమానులు మండిపడ్డారు. అనుష్క టీమిండియాలో సభ్యురాలా? అనుష్క శర్మ టీమిండియాతో కలిసి ఎందుకు ఉంది? ఇది క్రికెట్ టూరా? లేక హనీమూన్ టూరా? ఇదేమీ ఫ్యామిలీ ఫంక్షన్ కాదు! జట్టు వైస్ కెప్టెన్ ఏమో ఆఖరి వరుసలో నిల్చుంటే.. అనుష్క ముందు వరుసలో ఉంది. టీమిండియాకు అనుష్క శర్మ ఎప్పుడు ఎంపిక అయ్యింది? ఇంతకీ ఆమె టీమిండియాకు బౌలర్.. బ్యాటర్.. కోచ్.. ఏ విధంగా సేవలు అందిస్తోంది? ఆమె ఏమైనా టీమిండియా వైస్ కెప్టెనా అంటూ నెటిజన్లు ప్రశ్నల వర్షం కురిపించారు.

సిరీస్‌లో భాగంగా భారత్-ఇంగ్లాండ్ మధ్య గురువారం రెండో టెస్టు ప్రారంభంకానుంది. ఎడ్జ్‌బాస్టన్‌లో జరిగిన తొలి టెస్టులో భారత్ 31 పరుగుల తేడాతో ఓడిపోయిన సంగతి తెలిసిందే.

## చైనాలో అన్య మతస్థులపై ఉక్కు పాదం




బీజింగ్ : చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ అత్యంత బలమైన నేతగా ఎదిగారు. ఆయన మావో జెడాంగ్ తర్వాత అంతటి గొప్పవాడని చాలా మంది అంటున్నారు. ఈ నేపథ్యంలో జిన్‌పింగ్ కఠిన నిర్ణయాలను అమలు చేస్తున్నారు. ముఖ్యంగా విదేశీ మతాలపట్ల విరుచుకుపడుతున్నారు. మత స్వేచ్ఛకు కళ్ళెం వేసి, దేశాన్ని చైనీయం చేయాలన్న లక్ష్యంతో దూసుకుపోతున్నారు.

జిన్‌పింగ్ ప్రభుత్వం ఇప్పటికే వీఘర్ ముస్లింలపై కఠిన ఆంక్షలు అమలు చేస్తోందన్న సంగతి తెలిసిందే. కొంత కాలంగా క్రైస్తవులపై కూడా విరుచుకుపడుతోంది. చర్చిలపై దాడులు చేస్తోంది. క్రైస్తవాన్ని ఐదేళ్ళలో చైనీయం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. కొద్ది నెలల్లోనే వేలాది హౌస్ చర్చిలను మూసివేయించింది. క్రైస్తవుల ఈ-కామర్స్ సైట్లను అధికారులు మూసివేయించారు. బైబిళ్ళను స్వాధీనం చేసుకుంటున్నారు. క్రైస్తవాన్ని ఆచరించేవారితోపాటు చర్చిలను ప్రభుత్వం వద్ద నమోదు చేయించాలని ఆదేశిస్తున్నారు. ఓ పట్టణంలో జీసస్ చిత్రపటానికి బదులుగా జీ జిన్‌పింగ్ చిత్రపటాన్ని పెట్టేవిధంగా అధికారులు ప్రోత్సహించారు.


చైనాలోని హెనన్ ప్రావిన్స్‌లో క్రైస్తవులు అధికంగా ఉన్నారు. ఇక్కడి నుంచి చాలా మంది పాస్టర్లు అమెరికా పారిపోయారు. ప్రభుత్వ చర్యలకు భయపడుతున్న క్రైస్తవులు రహస్యంగా ప్రార్థనలు నిర్వహిస్తున్నారు.

## కరుణానిధి మృతి చిత్రసీమకు తీరని లోటు: బాలకృష్ణ

డీఎంకే అధినేత, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి మృతి పట్ల సినీ నటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సంతాపం తెలియజేశారు. కరుణానిధి మరణం రాజకీయాలకు మాత్రమే కాదని, చిత్రసీమకు కూడా తీరని లోటని అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన మీడియాకు ఒక ప్రకటనను విడుదల చేశారు.

నాన్నగారితో కరుణానిధికి విశేషమైన అనుబంధం ఉండేది. 80 ఏళ్ల రాజకీయ అనుభవం, 5 సార్లు ముఖ్యమంత్రిగా, 13 సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందడం అనేది మాములు విషయం కాదు. అటువంటి రాజకీయ చరిత్ర కలిగిన మహానుభావుడు నేడు మన మధ్య లేకపోవడం బాధాకరం.

ఆయన లోటు తీర్చలేనిది. ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను అని బాలకృష్ణ తన ప్రకటనలో పేర్కొన్నారు.



ప్రస్తుతం కరుణానిధి భౌతికకాయాన్ని ప్రజలు, ప్రముఖుల సందర్శ చెన్నైలోని రాజాజీ హాల్‌లో ఉంచారు. ఈరోజు ఉదయం కరుణ పార్థీవ దేహాన్ని ప్రధాని నరేంద్ర మోదీ సందర్శించి నివాళులర్పించారు. అలాగే రజినీకాంత్, కమల్ హాసన్, సూర్య, అజిత్, ధనుష్ సహా తమిళ సినీ ప్రముఖులు కళైంగర్‌కు కడసారి నివాళులర్పించారు.

## కవి సమయం

### సర్వేశ్వరుడు

ప్రభూ ! సర్వాంతర్యామి, ఈశా,
మహేశా
దీనజనోద్ధారకుడా, దయా సముద్రుడా
అడగకనే అన్నీ ఇచ్చావు
ప్రార్థన, ఆరాధన పేరుతో
కోరికల చిట్టానూ ముందు విప్పు
తున్నా
ప్రతీ క్షణం ఏదో ఒకటి నీ నుండి
ఆశిస్తున్నా
పెద్ద మనస్సుతో మమ్మల్ని క్షమిస్తునే
వున్నావు
నీ బోధలను ఒక్కటి కూడా
ఆచరించకున్నా
మమ్మల్ని కష్ట నష్టాల నుండి రక్షిస్తునే
వున్నావు
జగత్తుకే తండ్రివైన నిన్ను
విస్మరిస్తున్నా
బిడ్డలమైన మమ్మల్ని
కాపాడుతున్నావు
ఎల్లవేళలా నీ అభయ రక్షా కవచం
మాకందించి మమ్మల్ని ఒడ్డున
పడేస్తున్నా
కనీసం కృతజ్ఞత కూడా
పవిత్రమైన మనస్సుతో చెప్పని
కృతఘ్నులం మేము
కష్టాలలోనే గుర్తుంచుకునే పెద్ద
మనసూ మాది
మమ్మల్ని క్షమించి మాలో
జ్ఞానోదయం కలిగించి
సన్మార్గులను గావించు తండ్రీ

... రచన
సి . ప్రతాప్
సెల్ నెం: 90636 22665

## పంచాంగం

మాసం : నిజ జ్యేష్ట ; తిథి : త్రయోదశి రా.8.58; ఆరుద్ర ఉ.7.01; పునర్వసు రా.తె.5.22; రా.వ.6.11ల 7.41.

గురువారం 09-08-2018

**మేషం** : ప్రియతముల రాకపోకలు పెరుగుతాయి. ముఖ్యులలో ఒకరికి వీడ్కోలు పలుకుతారు. మీ సంతానం ఆరోగ్యంలో, విద్యా విషయాల గురించి ఆలోచిస్తారు. కోర్టు వ్యవహారాలు వాయిదా పడుట మంచిది. ప్రయాణాలలో చికాకులు తప్పవు. కార్మికులకు అధిక శ్రమ, చికాకు, త్రిప్పట తప్పదు. కొన్ని వార్తలు మీకు ఆందోళన కలిగిస్తాయి. **వృషభం** :నూతన వ్యాపారాలు కొన సాగిస్తారు. చేపట్టిన పనులను నిర్విఘ్నంగా పూర్తి చేస్తారు. ఇతర దేశాలు వెళ్లేందుకు చేసే ప్రయత్నాలు అనుకూలిస్తాయి. బంధుమిత్రులలో గుర్తింపు, రాణింపు లభిస్తుంది. స్పెక్యులేషన్ చేసే వారికి మెలకువ అవసరం. సినిమా రంగాల్లోని వారికి సంతృప్తి కానవస్తుంది. పాత సమస్యలు పరిష్కార మార్గంలో నడుస్తాయి. **మిథునం** : మిమ్మల్ని చూసి ఈర్ష్య పడేవారు అధికంగా ఉన్నారని గమనించండి. హోటల్, తినుబండారాల వ్యాపార రంగాలలోని వారికి అనుకూలమైన రోజు కాదు. సంఘంలో గుర్తింపు, రాణింపు లభిస్తుంది. వ్యవసాయ, తోటల రంగాలలోని వారికి కలసివచ్చును. అధికారులతో సంభాషించేటప్పుడు మెలకువ వహించండి. నిర్మాణ పథకాలలో జయం చేకూరును. **కర్కాటకం** :గృహోపకరణాలు కొనుగోలు చేస్తారు. స్త్రీలకు మూలక సమస్యలు తలెత్తవచ్చు, జాగ్రత్త వహించండి. పూర్వపు పరిచయ వ్యక్తుల కలయిక సంతృప్తినిస్తుంది. దైవ దర్శనం చేసుకొంటారు. సంఘంలో మీ స్థాయి పెరుగును. కళాకారులకు గుర్తింపు లభిస్తుంది. గత స్మృతులు జ్ఞప్తికి వస్తాయి. ఇంజనీరింగ్, వైద్య రంగాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. **సింహం** : ఉద్యోగస్తులకు పురోభివృద్ధి కానవచ్చినా.. కొంతమంది మాటతీరు, కొన్ని వార్తలు మీకు ఆందోళన కలిగిస్తాయి. రాజకీయాలలోని వారికి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. ఆరోగ్యం విషయంలో జాగ్రత్త వహించండి. నిర్మాణ పథకాలలో జయం చేకూరుతుంది. భాగస్వామి వైఖరి ఆవేదన కలిగిస్తుంది. కుటుంబీకుల మధ్య కొత్త కొత్త విషయాలు చర్చకు వస్తాయి. **కన్య** : సాహిత్య సదస్సులలోను, బృంద కార్య క్రమాల్లోనూ పాల్గొంటారు. మీ చుట్టుప్రక్కల వారిలో మంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. సిమెంటు, ఇసుక, ఇటుక, తాపీ పనివారికి అభివృద్ధి. ఊహించని ఖర్చులు మీ అంచనాలు దాటినా మిత్రుల సహాయ సహకారాల వల్ల సమసిపోతాయి. నిరుద్యోగులు ఉద్యోగానికై చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. **తుల** : కుటుంబ సభ్యుల మధ్య అనురాగ వాత్సల్యాలు పెంపొం దుతాయి. ఆర్థిక విషయాలలో చురుకుదనం కానవస్తుంది. ప్రైవేటు సంస్థలలోని వారు, సహకార సంఘాలలోని వారు పనిలో ఏకాగ్రత వహించలేక పోవడంవల్ల అధికారులతో మాటపడాల్సి వస్తుంది. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృప్తిగా సాగు తాయి. అన్ని రంగాలలోని స్త్రీలకు చాలా యోగప్రదంగా ఉండగలదు. **వృశ్చికం** : బంధువుల రాకతో గృహంలో సందడి కానవస్తుంది. ఇచ్చిపుచ్చుకునే వ్యవ హారంలో మెలకువ వహించండి. ఇతరుల ఆంతరంగిక విషయాలలో జోక్యం చేసుకోకండి. శత్రువులపై విజయం సాధిస్తారు. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృప్తి కరంగా సాగుతాయి. తల, మెడ, నడుము, నరాలకు సంబంధించిన చికాకులు ఎదుర్కోక తప్పదు. **ధనుస్సు** : క్రీడలపట్ల ఆసక్తి పెరుగుతుంది. విదేశాలు వెళ్లేందుకు చేసే ప్రయత్నాలు అనుకూలిస్తాయి. స్టాకిస్టులకు, బ్రోకర్లకు, ఏజెంట్లకు అనుకూలం. పారిశ్రామిక రంగంలోని వారికి సంబంధ బాంధవ్యాలు పెరుగుతాయి. బిల్లులు చెల్లించగలుగుతారు. ప్రయత్నాలలో ఒకరి వైఖరి ఆందోళన కలిగిస్తుంది. పూర్వ పరిచయ వ్యక్తుల కలయిక సంతృప్తినిస్తుంది. **మకరం** :నూతన పెట్టుబడలకు అనుకూలమైన కాలం. స్టేషనరీ రంగాలలో వారికి నిరుత్సాహం, క్రయ విక్రయ దార్లకు యోగప్రదంగా ఉండగలదు. బంగారు, వెండి, లోహ, రత్న వ్యాపారస్తులకు అనుకూలమైన కాలం. మీ వ్యక్తిగత విషయాలు బయటికి తెలియకుండా గోప్యంగా ఉంచండి. ప్రచురణ, పత్రికా రంగంలోని వారికి మంద కొడిగా ఉండగలదు. **కుంభం** :మీ ఆంతరంగిక సమస్య లకు పరి ష్కారమార్గం కానవస్తుంది. ఆర్థిక విషయాలలో ఒక అడుగు ముందుకు వేస్తారు. విద్యా, సాంస్కృతిక విషయాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. భాగస్వాములు ఆసక్తి కరమైన విషయాలను చర్చిస్తారు. ఐరన్, ఆల్కహాల్ వ్యాపారస్తులకు మిశ్రమ ఫలితం. వస్త్ర వ్యాపారస్తులకు గుర్తింపు, రాణింపు లభిస్తుంది. **మీనం** :ప్రియతములలో ఒకరికి వీడ్కోలు పలుకుతారు.

# సాయిబాబా చిన్న కథలు



### భక్తులు కోరవలసిందేమిటి?


హనుమంతుడు శ్రీరామచంద్రుని వార్తను సీతామాతకు తెలిపి, లంకలో తన కార్యమును పూర్తి గావించుకుని తిరిగి శ్రీరామచంద్రుని వద్దకు పోవుటకు ముందు సీతామాత వద్దకు వెళ్లాడు. """తల్లీ! నన్ను ఆశీర్వదించు" అని ప్రార్థించాడు. సీతాదేవి "హనుమంతా! శాంతుడవు. బలవంతుడవు. గుణవంతుడవు. నీవు అజరుడవై వర్థిల్లు" అన్నది. హనుమంతునికి ఆనందం కలగలేదు. అతని యొక్క అసంతృప్తిని గమనించిన సీత "నాయనా! నీవు అమృతుడవై జీవించు" అన్నది. ఇది కూడా అతనికి ఆనందం ఇవ్వలేదు. హనుమంతుని ముఖము చూచి మరల "హనుమ! నీ గుణగణములను ముల్లోక వాసులు కీర్తించెదు గాక" అని దీవించినది. ఆ మాటలు విని హనుమంతుడు సిగ్గుతో తలదించుకున్నపుడు హనుమంతుని మనస్సును అర్థము చేసుకున్న సీతామా, చివరకు "రాముడు నిను నిరంతరము ప్రేమించుగాక!" అని ఆశీర్వదించింది. ఆ మాటలు విన్నంతనే హనుమంతుడు గంతులు వేశాడు. తాను కోరినది అదే. దైవ ప్రేమను కోరాలి. దైవ ప్రేమకు నోచుకోని జీవితము సజీవ సమాధితో సమానమని హనుమంతుడు విశ్వసించాడు.

### కర్మాను బంధీని మనుష్య లోకే..

ఏకైక పుత్రుడు కలిగిన ఒక తల్లి భర్తను కోల్పోయి కుమారుని తీసుకుని పక్క గ్రామానికి ప్రయాణమయింది. మార్గాయాసం వల్ల అలసిపోయి ఆ తల్లీబిడ్డలు చల్లని చెట్టుకింద విశ్రాంతి తీసుకొనుటకు కూర్చున్నారు. ఆమె తన కుమారుని తన తొడపై పరుండబెట్టుకుని తాను కూడా కొంతసేపు నిద్రపోయింది. ఒక కునుకు తీసిందో లేదో కుమారుడు కెవ్వున కేక వేసి ఏడ్వసాగాడు. తల్లి కన్నులు తెరచి చూసింది. ఒక పాము చెట్టు వద్ద ఉన్న పుట్టలోకి దూరిపోవడం చూసింది. ఆ పాము పిల్ల వానిని కరిచి వెళ్లిపోయింది. పిల్లవాని నోటి నుండి రక్తం కారింది. కొంత సేపటికి ప్రాణం పోయింది. కుమారుని మృతదేహాన్ని ఒడిలో పెట్టుకుని ఏకాకిగా రోదిస్తోంది ఆ తల్లి. ఆ సమయంలో ఒక వ్యక్తి ఆ మార్గంలో వెళ్లుతూ ఈమె ఏడ్పును విని దగ్గరకు వచ్చాడు. అతడు ఒక దొంగ. అయినప్పటికీ దుఃఖిస్తున్న ఆ తల్లిని చూచినంతనే అతని హృదయం కరిగింది. "తల్లీ! ఎందుకు ఏడుస్తున్నారు?" అని అడిగాడు. "కుమారుడు మరణిస్తే తల్లికి దుఃఖము సహజము కదా నాయనా!" అన్నది. పిల్లవాని మరణానికి కారణమేమిటని అడిగాడు దొంగ. పుట్టను చూపిస్తూ దానిలోని పాము వచ్చి కాటు వేసింది అన్నది.

...సశేషం

## సంకీర్తన



# కరుణానిధి మృతికి సిఎం సంతాపం




యానాం: డిఎంకె అధినేత తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి మృతికి పుదుచ్చేరి ముఖ్యమంత్రి వి. నారాయణసామి మంత్రుల బృందం ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. బుధవారం ఉదయం పుదుచ్చేరి అసెంబ్లీలో కరుణానిధి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కరుణానిధి మృతి పేద వర్గాలకు తీరని లోటని ద్రావిడ ఉద్యమనేత అస్తమించడం తమను ఎంతో కలిచివేసిందని సిఎం నారాయణ సామి ఆవేదన వ్యక్తంచేశారు. ఆయన జీవితం పేదవర్గాల అభ్యున్నతికి అంకితమిచ్చిన మహానాయకుడు అన్నారు. నివాళులర్పించినవారిలో రెవెన్యూశాఖ మంత్రి షాజహాన్, ప్రజాపనుల శాఖ మంత్రి ఎ. నమ్మశివాయం, కాంగ్రెస్ పార్టీ, డిఎంకె పార్టీల నాయకులు, తదితరలు పాల్గొన్నారు.

## కరుణానిధి మృతికి నాయీ బ్రాహ్మణ సంతాపం

యానాం: డిఎంకె అధినేత తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి అనారోగ్యంతో మృతిచెందగా సంతాపసూచకంగా షాపులు మూసివేసి యానాం నాయీ బ్రాహ్మణ సేవాసంఘం తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. బుధవారం ఉదయం ద్రాక్షారాం రోడ్డు మార్గంలోని నాయీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు పావులూరి డేవిడ్ రాజు ఆధ్వర్యంలో కరుణానిధి మృతికి సంతాపంగా పలు వాణిజ్యదుకాణాలు మూసివేసి ప్రగాఢ సంతాపాన్ని కుటుంబ సభ్యులకు తెలిపారు. కరుణానిధి పూర్వీకులు ఆంధ్రులని నాయీబ్రాహ్మణ జాతిరత్న అత్యంత వెనుకబడిన జాతుల ఆత్మబంధువు, మేధావి, కవి, సినీనటుడు కరుణానిధి అన్నారు. మూఢత్వాలకు ఛాందస్తవాదులకు వ్యతిరేకంగా అలుపుఎరుగని పోరాటంచేసిన ధీరుడని, శాస్త్రియ్య విజ్ఞానానికీ సంబంధించిన మేధావి, బడుగు బలహీన వర్గాలకు ఎనలేని సేవలు అందించిన మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి మృతి పూడ్చలేనిదని ఆవేదన వ్యక్తంచేశారు. అయన లేని లోటును ఎవ్వరూ భర్తీచేయలేరన్నారు. నివాళులర్పించినవారిలో సంఘం గౌరవ అధ్యక్షుడు పి. వెంకటేశ్వరరావు, ఉపాధ్యాక్షుడు లంకా నాగేశ్వరరావు, కార్యదర్శులు ఉప్పాడి వెంకటరమణ. కె. వీరబాబు, కోశాధికారి లంకా శ్రీనివాసు, సభ్యులు కె. ఆనందకుమార్, లంకా సుబ్రమణ్యం వరప్రసాద్, పి. ఆంజనేయస్వామి, చిక్కాల శ్రీనివాసు.పి సత్యనారాయణ, చిక్కాల గణేష్, ముమ్మిడివరపు గంగా దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# రత్నగిరిపై పరిపాలనా పరమైన విషయాలలో లోపించిన పారదర్శకత్వం

## ఏళ్ల తరబడి ఒకే సెక్షన్‌లో ఉంటున్న అధికారులు



అన్నవరం : దేవస్థానంలో కీలక విభాగాలైన, మెయిన్ టెంపుల్, సిఆర్ఒ విభాగం, వ్రత విభాగాల ఉద్యోగులను ఇతర విభాగాలకు పరిపాలనా పరమైన విషయాలలో పారదర్శకత లోపించకుండా ఉండటం కోసం అంతర్గత బదిలీలు చేయవలసి ఉంటుంది. అలా బదిలీ చేయవలసిఉన్నా ఉన్నతాధికారి ఎందుకనో వెనుకడుగు వేస్తున్నారు. ఏళ్ల తరబడి ఒకే సెక్షన్‌లో ఉంటూ అవినీతికి పాల్పడుతున్నారని విమర్శలు వస్తున్నా వ్రతాల సెక్షన్ అధికారులను మాత్రం బదిలీ చేయకపోవడం వెనుక రాజకీయ ఒత్తిళ్లే కారణం అని తెలుస్తోంది. వ్రత పురోహితుల బయోమెట్రిక్ హాజరు విధానంలో అవకతవకలు జరుగుతున్నాయని, కొద్ది మంది పురోహితులు నెలల తరబడి ఉదయం పూట బయోమెట్రిక్ వేసి విధులకు రాకుండా ఉంటూ తిరిగి సాయంత్రం బయోమెట్రిక్ వేస్తున్న అటు వంటి వారినుండి నెలవారీ మామూళ్లు తీసుకుంటూ చూసి చూడనట్టు వ్యవహారిస్తున్నారని, వ్రతములు చేయించుకున్న భక్తులు తమ శక్తి కొలది బ్రాహ్మణులకు దక్షిణలు సమర్పిస్తారు వాటిలో కూడా ప్రతీరోజు డ్యూటీకి ఇంతని చెప్పి ఈ అధికారులు వసూళ్లు చేస్తున్నట్లు సమాచారం. వ్రతాలు స్టోర్‌లలో తనకు అనుకూలురైన వారిని నియమించుకొని తద్వారా మిగిలి పోయిన సరుకులకు లెక్కలు తేల్చకుండా ప్రతీరోజు వాళ్ళ నుండి వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారని అనేక ఆరోపణలు వినిపిస్తున్నా క్రమశిక్షణా చర్యలు తీసుకోకపోవడం, సస్పెన్షన్ కాదు కదా కనీసం సెక్షన్ మార్చలేక పోవడం వెనుక ఉన్నతాధికారిపై రాజకీయంగా ఒత్తిడి తీసుకురావడం వలనే అని తెలిస్తోంది. ఈఓ మెతక వైఖరి వల్ల వ్రత విభాగ అధికారులు వారు ఆడింది ఆట పాడింది పాటగా సాగుతోంది. వ్రత విభాగ కింది స్థాయి అధికారి తాను సర్వీస్‌లో ఉన్నంత కాలం వ్రత విభాగంలోనే ఉంటాను నన్ను ఎవరు మార్చలేరు అని తన తోటి దేవస్థాన ఉద్యోగుల వద్ద ప్రస్తావించి నట్టు సమాచారం. ఇంత జరుగుతున్నా ఈ ఓ, ఒక గుమస్తాస్థాయి అధికారిని మార్చలేకపోతే మొత్తం దేవస్థానంపై పట్టు సాధించి పరిపాలన ఎలా చేస్తారు అని మరికొందరి విమర్శిస్తున్నారు. ఏది ఏమైనా ఈఓ ఎటువంటి ఒత్తిళ్లకు లొంగకుండా సంవత్సరాల తరబడి ఒకే సెక్షన్‌లో ఉంటూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న వారిని బదిలీలు చేస్తేనే పరిపాలనలో పారదర్శకతకు అవకాశం ఉంటుందని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

# జనరల్ నర్సింగ్ మిడ్ వైఫరి సిలబస్ ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానాం

విశాఖపట్నం: విశాఖపట్నం జిల్లాలో ప్రభుత్వంచే గుర్తింపు పొందిన జనరల్ నర్సింగ్ మిడ్ వైఫరి సిలబస్ (మూడున్నర సంవత్సరాలు) సంస్థలయందు ప్రవేశం కొరకు / అడ్మిషన్ల కోసం దరఖాస్తులు కోరడమైనది. అడ్మిషన్లు పొందే అభ్యర్ధులు 31-12-2018 నాటికి 17 సంవత్సరాలు నిండినవారై ఉండాలి. ఏదైన గుర్తింపు పొందిన బోర్డు నుండి ఇంటర్ మీడియట్ పరీక్షలో ఉత్తీర్ణులై ఉండవలెను, రిజిస్ట్రేషన్ ఫీజ్ చెల్లించుటకు చివరి తేది 01-09-2018. ఇంటర్ మీడియట్ ఏ గ్రూపు లోనైన ఉత్తీర్ణులైన అభ్యర్ధులను పరిగణనలోకి తీసుకుంటాం. మెరిట్ మార్కుల ఆధారంగా సెలక్షన్ చేయబడును తొలిప్రయత్నంలో ఉత్తీర్ణులైన అభ్యర్ధులను, తదుపరి కంపార్టుమెంటులో ఉత్తీర్ణులైన అభ్యర్ధులను ఎంపిక చేయబడును. అవసరమైన అన్ని ధ్రువపత్రాలు జతపరచవలెను. జతపరిచిన దరఖాస్తులను స్వీకరించుటకు ఆఖరు తేది 04-09-2018 సాయంత్రం 5 గంటలలోపు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయం విశాఖపట్నం వారికి అండచేయవలయును. మరిన్ని వివరాలకు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయము విశాఖపట్నం వారిని సంప్రదించగలరు. మరిని వివరాలకు వెబ్‌సైట్ http://dme.ap.nic.in

# టిడిపితోనే గ్రామాభివృద్ధి

తాళ్లరేవు: పూర్తిస్థాయిలో గ్రామాలు అభివృద్ధి చెందాలంటే టి.డి.పి.తోనే సాధ్యం అని ముమ్మడి వరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చి బాబు అన్నారు. మండలంలోని ఉప్పంగల గ్రామంలో టిడిపి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గ్రామదర్శిని వికాస కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఉప్పంగల బిసిపేట, తెలుగోడి పాలెం, పంచాయతీ భవన ప్రాంతం, ఎస్సీ పేటలలో ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని 20 చిన్న గ్రామాలలో రూ. 30 కోట్లతో సిసి రోడ్లు నిర్మించామన్నారు. ఇతర పథకాలలో లబ్ధిని ప్రజలకు వివరించారు. గ్రామ దర్శిని కార్యక్రమంలో గుర్తించిన సమస్యల పరిష్కారానికి ప్రణాళికలు సిద్ధంచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి టేకుమూడి అనంతలక్ష్మీ, టిడిపి అధ్యక్షులు డి. సత్యనారాయణ, జి సాయి, వి. భాస్కరరాజు, డి. బాబి, తదితరులు పాల్గొన్నారు.



విశాఖపట్నం జిల్లా పెందుర్తి నియోజకవర్గం పెందుర్తి మండలం జంగాలపాలెం పంచాయతీలో అనిల్ నీరుకొండ హాస్పటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించి రోగులకు మందులు పంపిణి చేసిన పెందుర్తి ఎంపిపి రెడ్డి వరలక్ష్మి ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ రెడ్డి నారాయణరావు, ఎంపీటీసీ ఆకుల లక్ష్మి అప్పారావు , టీడీపీ నాయకులు గొరపల్లి నర్సింగరావు , రాయవరపు తాతబాబు పాల్గొన్నారు

# భవిత కేంద్రానికి బ్రాండిక్స్ సంస్థ నిధులతో మౌళిక వసతులు

## బ్రాండిక్స్ భారత భాగస్వామి దొరస్వామి



అచ్యుతాపురం: దివ్యాంగులకు చేయూత నివ్వాలన్న సంకల్పంతో భవిత కేంద్రానికి బ్రాండిక్స్ సంస్థ ద్వారా రూ. 3 లక్షలతో మౌలిక వసతులు కల్పించామని బ్రాండిక్స్ భారత భాగస్వామి దొరస్వామి అన్నారు. బుధవారం ఆయన మండల కేంద్రమైన అచ్యుతాపురంలో మండల కార్యాలయం ప్రక్కన ఉన్న భవిత కేంద్రానికి బ్రాండిక్స్ సంస్థ నిధులతో నిర్మించిన టాయిలెట్స్ (మరుగుదొడ్లను) దివ్యాంగ విద్యార్థులచే ప్రారంభించారు. ఈ సందర్భంగా దొరస్వామి మాట్లాడుతూ భవిత కేంద్రంలో దివ్యాంగ విద్యార్థులకు అనుకూలంగా ఉన్న టాయిలెట్స్, నిరంతర నీటి సదుపాయం వంటి మౌళిక సదుపాయాలు కల్పించామన్నారు. అలాగే భవిత కేంద్రానికి ఇంకా అవసరమైన సదుపాయాలను బ్రాండిక్స్ సంస్థ ద్వారా తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భవిత కేంద్ర ఉపాధ్యాయినిలు, బ్రాండిక్స్ సంస్థ ప్రతినిధులు విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.

# బ్రాంచి ఏదైనా.. నైపుణ్యమే ముఖ్యం

కాకినాడ: అన్ని బ్రాంచిలకు అవకాశాలు అపారంగా ఉన్నాయి. ఎవరు ఎందులో ఏమేరకు నైపుణ్యత సాధించారన్నదే ముఖ్యమని జేఎన్‌టీయూ కళాశాల ప్రధానాచార్యులు ప్రహ్లాదరావు పేర్కొన్నారు. జేఎన్‌టీయూలో బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పోటీ ప్రపంచానికి అనుగుణంగా కొత్త అంశాలను నేర్చుకుంటేనే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. చదువుతో పాటు విద్యార్థులకు అన్ని అంశాల్లో ప్రావీణ్యం పొందేలా తర్ఫీదు ఇస్తామని తెలిపారు. ఇంజినీరింగ్‌లోని ప్రతి విద్యార్థి ఏదో ఒక క్రీడాంశంలో పాల్గొనే విధంగా పిరియడ్లు రూపొందించామన్నారు. ఆయా విభాగాల అధిపతులు విభాగం ఏర్పాటు, స్పెషలైజేషన్లు, ఏబ్రాంచి చేస్తే ఎందులో అవకాశాలు ఉన్నాయో వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప ప్రధానాచార్యులు దేవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు ఆరోగ్యకర జీవనానికి పునాది

## -ఎమ్మెల్యే వనమాడి



కాకినాడ : బిడ్డ పుట్టిన వెంటనే ఇచ్చే తల్లిపాలే బిడ్డ ఆరోగ్యకర జీవనానికి పునాది వంటిదని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా కాకినాడ కలెక్టరేట్ విధాన గౌతమి సమావేశ మందిరంలో మహిళా స్త్రీశిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోఅవగాహనా సభ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమాడి మాట్లాడుతూబిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలు పట్టించడం అనంతరం తల్లి పాలు కొనసాగించడం సరియైన పోషణా పద్దతులుగా ప్రపంచ ఆరోగ్య సంస్థ , యునిసెఫ్ సిఫార్సు చేస్తున్నాయని తెలిపారు. తల్లి పాలతో భవిష్యత్‌లో సంభవించే అనేక రకాల వ్యాధుల నుండి రోగనిరోధక శక్తి ఏర్పడుతుందన్నారు. అలాగే బాలింతలు పోషకాహారాన్ని తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం గర్భిణీలు, బాలింతల కొరుకు అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశ పెట్టి అమలు చేస్తుందన్నారు. మేయర్ సుంకర పావని మాట్లాడుతూ తల్లిపాలను పూర్తి స్థాయిలో బిడ్డలకు అందించినట్లయితే బిడ్డతో పాటు తల్లి కూడా ఆరోగ్యకరంగా ఉంటారని పేర్కొన్నారు. కాకినాడ గ్రామీణ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి మాట్లాడుతూ తల్లి పాల విలువను తెలియ పరచేందుకు స్థానిక సంస్థల సహకారంతో అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అంగన్ వాడీ కార్యకర్తల ద్వారా తల్లి పిల్లల ఆరోగ్యం కొరకు రాష్ట్ర ప్రభుత్వం పౌష్టికాహారాన్ని అందిస్తుందని వాటిని వినియోగించి సమాజాన్ని ఆరోగ్యంగా ఉంచేందుకు కృషి చేయాలని కోరారు.

ఈ సందర్భంగా తల్లిపాల వారోత్సవాల విజయవంతానికి విశేషకృషిచేసిన అంగన్ వాడీలకు ప్రసంశాపత్రాలు, ప్రోత్సాహ కాలు అందించారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి.సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యల పరిష్కారంలో విఫలమైన ఎన్‌ఎంయు

## - ఎంప్లాయీస్ యూనియన్ విజయానికి కృషి చేయాలి

## - ఇయు రీజినల్ కార్యదర్శి జి.చిరంజీవి



అమలాపురం : కార్మికుల సమస్యల పరిష్కారంలో గుర్తింపు సంఘం ఎన్‌ఎంయు దారుణంగా విఫలమైందని ఎంప్లాయీస్‌యూనియన్ రీజినల్ కార్యదర్శి జి.చిరంజీవి అన్నారు. స్థానిక ఆర్టీసి డిపో ఆవరణలో ఎంప్లాయీస్‌యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2016లో అధికారంలోకి వచ్చిన ఎన్‌ఎంయు అలవికాని హామీలు ఇచ్చి మరలా అధికారంలోకి రావాలని చూస్తుందని కార్మికులు జాగరూకతతో వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. జరగబోతున్న ఆర్టీసి గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో ఎంప్లాయీస్‌యూనియన్ కూటమిని అత్యధిక మెజార్టీతో గెలుపొందించాలని ఆయన పిలుపునిచ్చారు. పలు పోరాటాల ద్వారా రీజియన్‌లో డ్రైవర్ల కొరతను తీర్చిన ఘనత ఎంప్లాయీస్‌యూనియన్‌కే దక్కుతుందని అన్నారు. యునైటెడ్ వర్కర్స్‌యూనియన్, ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ ఎంప్లాయీస్ అసోసియేషన్‌లతో కలిసి ఎంప్లాయీస్ యూనియన్ ఎన్నికల్లో పోటీ చేస్తుందని ఈ కూటమి విజయానికి ప్రతీ కార్మికుడు శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు. క్లాస్ -6, క్లాస్ - 3 గుర్తులపై ఓటు వేసి ఎంప్లాయీస్ యూనియన్ విజయానికి కృషి చేయాలని చిరంజీవి విజ్ఞప్తి చేశారు. అమలాపురం ఆర్టీసీ డిపో ఎపిఎస్ఆర్‌టిసి ఎంప్లాయీస్ యూనియన్ సెక్రటరీ జి.రాధాకృష్ణ మాట్లాడుతూ తాము గుర్తింపు సంఘం కాకపోయిన డిపోలోని కార్మికుల సమస్యలపై అలుపెరగని పోరాటం చేసామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశవ్యాప్తంగా ఆర్టీసీలను మూసివేసే కుట్రకు పాల్పడుతున్న నేపథ్యం ప్రస్తుతం ఉన్నదన్నారు. ఒక్కరోజు సమ్మెలేకుండా, కార్మికులకు జీతం నష్టపెట్టకుండా, సంస్థను, ప్రజలను ఇబ్బంది పెట్టకుండా చర్చలు, సన్మానాల ద్వారా అన్ని సమస్యలు పరిష్కారం చేస్తామని నేషనల్ మజ్దూర్ యూనియన్ చేపడుతున్న వైఖరి పూర్తిగా కార్మికులను పోరాట చైతన్యం లేని విధంగా మార్చేదిశగా ఉందన్నారు. యునైటెడ్ వర్కర్స్ యూనియన్ జిల్లా పబ్లిసిటీ సెక్రటరీ, అమలాపురం డిపో సెక్రటరీ పి.రంగప్రసాద్ మాట్లాడుతూ జిల్లా కార్మికసమస్యలు, హక్కుల పరిరక్షణకై తమ యూనియన్ రెండు దశాబ్ధాలుగా పోరాటం చేస్తున్నామని తెలిపారు. ఎంప్లాయీస్‌యూనియన్ విజయానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఎంవిఎస్‌నారాయణ మాట్లాడుతూ వ్యాప్తంగా 9 డిపోలలోని అన్ని రూట్లలో రూట్ సర్వే జరిపి ఆచరణ సాధ్యమైన రన్నింగ్ టైములు నిర్ణయించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఇయు రీజినల్ అధ్యక్షులు ఎం.శ్రీనివాస్, ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి ఎస్.నారాయణ, ఇయు డిపో అధ్యక్షులు జె.నాగేశ్వరరావు, రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్‌వివిఆర్‌విప్రసాదు, ఇయు డిపో ఎలక్షన్ కమిటీ ఛైర్మన్ సిహెచ్‌పిరావు, ఇయు డిపోఎలక్షన్ కన్వీనర్ పి.వి.రమణ, ఎలక్షను కమిటీ కోకన్వీనర్ నంధ్యాల రామచంద్రరావు, డిపో వైస్‌ప్రెసిడెంటు కె.వి.వి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ ఎలైట్ సేవలు ప్రశంశనీయం : మేయర్ పావని




కాకినాడ : లయన్స్ ఎలైట్ క్లబ్ సేవలు ప్రసంశనీయమని మేయర్ సుంకర పావని పేర్కొన్నారు. క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన రక్తదాన శిభిరాన్ని ఆమె ప్రారంభించారు. లయన్స్ ఎలైట్ క్లబ్ క్రీడా, విద్యా, వైద్య రంగాలలో చేస్తున్న సేవలు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రోత్సాహ కాలు అందించడంలో లయన్స్ ఎలైట్ అందిస్తున్న సహకారం నగరపాలక సంస్థలలో కూడా ఈ సహకారాన్ని అందించాల్సిందిగా ఆమె సూచించారు. క్లబ్ అధ్యక్షులు సుబ్బారావు, ముంజులూరి విశ్వేశ్వరరావు, బడే గోవిందరావు, వెత్సా ఆనంద్, పంతం నానాజీ, రాజారపు రాజేష్, సుంకర తిరుమల కుమార్, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ కామరాజు, కెప్టెన్ అజ్జరపు మల్లిఖార్జునరావు, ట్రెజరర్ ఫణీంద్ర, జి. సాయి రామారావు, సత్యన్నారాయణ, ప్రసాద రావు, ఎన్. భాస్కర్, టి.వి.వి. సత్యన్నారాయణ, ముంజులూరి సాయితోపాటు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కార్పొరేటర్ మాకినీడి శేషుకుమారి స్వచ్ఛంద రక్తదానం చేసారు. ఈ శిభిరంలో పలువురు పాల్గొని స్వచ్ఛంద రక్తదానం చేసారు.

# దివికేగిన దిగ్గజనేత







( మొదటిపేజీ తరువాయి )

గులాంనబీ అజాద్, వీరప్పమొయిలీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పుదుచ్చేరి సీఎం నారాయణస్వామి తదితరులు కరుణానిధి పార్థివదేహం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ, జేడీయూ నేత దేవెగౌడ, ఏపీ మంత్రులు అచ్చెన్నాయుడు, పితాని సత్యనారాయణ, డీఎంకే నేతలు కరుణానిధి అంతిమ సంస్కారాలకు హాజరయ్యారు.

**3 గంటల పాటు సాగిన అంతిమయాత్ర**

రాజాజీ హాలు నుంచి సాయంత్రం 4గంటలకు ప్రారంభమైన అంతిమయాత్ర వాలాజా రోడ్, చెపాక్ స్టేడియం, శివానంద రోడ్, తంతైపెరియార్ రోడ్ మీదుగా మెరీనా బీచ్ వరకు సాగింది. మెరీనా బీచ్‌లోని మాజీ సీఎం అన్నాదురై స్మారక కేంద్రం సమీపంలో అన్నా స్క్వేర్ ప్రాంగణంలో రాత్రి 7 గంటల సమయంలో ప్రభుత్వ లాంఛనాలతో అంతిమ సంస్కారాలు ముగించారు. బంగారుపూత పూసిన శవపేటికలో కరుణానిధి పార్థివ దేహాన్ని ఖననం చేశారు. విరామం ఎరుగకుండా శ్రమించిన నాయకుడు.. ఇదిగో విశ్రమిస్తున్నాడు అని శవపేటిక మీద తమిళంలో రాయించారు.

**ఆయన నాకు తండ్రి లాంటి వారు**
**సోనియా గాంధీ**

చెన్నై: కరుణానిధి తనకు తండ్రి లాంటి వారని, ఆయన మరణం తనకు వ్యక్తిగతంగా తీరని లోటును మిగిల్చిందని కాంగ్రెస్ నాయకురాలు, యూపీఏ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీ అన్నారు. కరుణానిధి మృతికి నివాళులర్పిస్తూ స్టాలిన్‌కు ఆమె ఈ మేరకు లేఖ రాశారు. 'కళైంగర్' మృతి తనకు వ్యక్తిగతంగా తీరని లోటు అని సోనియా లేఖలో పేర్కొన్నారు. ఆయన చూపిన అభిమానం వెలకట్టలేనిదని, దాన్ని ఎప్పటికీ మరిచిపోలేను అని తెలిపారు. ఆయన తనకు తండ్రి లాంటి వారని, కరుణ్ వంటి నాయకుడిని మళ్లీ మనం చూడలేమని ఆవేదన వ్యక్తం చేశారు.

కరుణానిధి నాయకత్వం లేకపోవడం దేశానికి తీరని లోటు అని సోనియా తన లేఖలో పేర్కొన్నారు. తమిళనాడుతో పాటు దేశ రాజకీయాల్లోను ఆయన నాయకత్వ సేవలను ఎనలేనివని, సామాజిక న్యాయం, సమానత్వం, అభివృద్ధి, తమిళుల సంక్షేమం మరీ ముఖ్యంగా నిరుపేదల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి అని కరుణానిధిని కొనియాడారు.

కరుణానిధి రాజకీయ నేతగానే కాకుండా.. గొప్ప రచయితగా కూడా కళారంగానికి విశేషసేవలు అందించారని సోనియాగాంధీ లేఖలో వెల్లడించారు. మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ కూడా కరుణానిధి మృతికి సంతాపం తెలియజేస్తూ స్టాలిన్‌కు లేఖ రాశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ కూడా ఆయనకు కడసారి వీడ్కోలు పలికేందుకు ఇప్పటికే చెన్నై చేరుకున్నారు.

**కరుణానిధికి నివాళులర్పించిన రాహుల్**

అనారోగ్యంతో కన్నుమూసిన రాజకీయ కురువృద్ధుడు, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి కరుణానిధికి ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ నివాళులర్పించారు. దిల్లీ నుంచి చెన్నై చేరుకున్న రాహుల్.. రాజాజీ హాల్ వద్దకు చేరుకుని కరుణానిధి పార్థివదేహానికి అంజలి ఘటించారు. ఆయన కుమారుడు స్టాలిన్‌ను పరామర్శించారు. రాహుల్‌తో పాటు ఉత్తర్‌ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేశ్ యాదవ్, లాలూప్రసాద్ యాదవ్ కుమారుడు తేజస్వీ యాదవ్ తదితరులు కరుణానిధికి నివాళులర్పించారు.






# పక్కన పారూ లేదు కానీ...


నాగార్జున, నాని

దేవదాసు పోజు గుర్తు తెచ్చుకోండి. చేతిలో మందు బాటిల్... పక్కన కుక్కపిల్ల! కానీ మనసు నిండా పారూనే. ఇక్కడా ఓ దేవ్.. ఓ దాసూ ఉన్నారు. వాళ్లూ చిత్తుగా తాగారు. పక్కన పారూ, కుక్కపిల్ల రెండూ లేవు. మరి వీరిద్దరికీ సంబంధం ఏమిటి? దేవ్ కోసం దాసు.. దాసు కోసం దేవ్ ఏం చేశారు? తెలియాలంటే దేవదాస్ చూడాల్సిందే. నాగార్జున, నాని కథానాయకులుగా నటిస్తున్న చిత్రమిది. వైజయంతీ మూవీస్ పతాకంపై అశ్వనీదత్ నిర్మిస్తున్నారు. శ్రీరామ్ ఆదిత్య దర్శకుడు. మంగళవారం ఫస్ట్‌లుక్ విడుదలైంది. చిత్తుగా తాగి, మత్తుగా పడిపోయిన నాగ్, నానిలను ఫస్ట్‌లుక్‌లో చూడొచ్చు. నా పక్కన పారూ ఉంటుందనుకుంటే.. ఈ దాస్‌గాడున్నాడు అంటూ నాగ్ ట్వీట్ చేశారు. 1996లో నిన్నే పెళ్లాడతా సినిమా విడులైంది. సంధ్య 70 ఎం.ఎం థియేటర్లో క్యూలో నేను, తెరపై నాగ్‌సార్ ఉన్నాం.

2018లో దేవదాస్ ఫస్ట్‌లుక్‌లో మేమిద్దరం ఉన్నాం అని నాని ట్వీట్ చేశాడు. ఆకాంక్ష సింగ్, రష్మిక కథానాయికలుగా నటించారు. సెప్టెంబరు 27న ఈ చిత్రం విడుదల కానుంది.


వైజాగ్ : జగదాంబ 70MM AC DTS
వైజాగ్ : సంగం AC DTS
వైజాగ్ : కిన్నెర AC DTS
వైజాగ్ : CMR ఐనాక్స్
వైజాగ్ : వరుణ్ ఐనాక్స్
వైజాగ్ : చిత్రాలయ ఐనాక్స్
వైజాగ్ : ముక్తాస్ ఎ2
104 ఏరియా : శ్రీలక్ష్మీనరసింహ AC DTS
గోపాలపట్నం : శంకర AC DTS
గాజువాక : కన్య కాంప్లెక్స్ AC DTS
శ్రీహరిపురం : SVC లిఖిత AC DTS
షీలానగర్ : STBL SC-2 AC DTS
అచ్యుతాపురం : STBL SC-1 AC DTS
పెద్దగంట్యాడ : అరుణ AC DTS
కూర్మన్నపాలెం : అన్నపూర్ణ AC DTS
విజయనగరం : లీలామహల్ AC DTS
విజయనగరం : NCS ఐనాక్స్ AC DTS
శ్రీకాకుళం : SVC రామలక్ష్మణ AC DTS
అనకాపల్లి : పర్తిసాయి AC DTS
తగరపువలస : సప్తగిరి AC DTS
పార్వతీపురం : TBR స్క్రీన్-1 AC DTS
రామభద్రపురం : TBR AC DTS
నర్సీపట్నం : రాజు డీలక్స్ AC DTS
పెందుర్తి : నటరాజ్ స్క్రీన్-1 AC DTS
యలమంచిలి : పరమేశ్వరి AC DTS
పాయకరావుపేట : SVC లక్ష్మీ AC DTS
రాజాం : SVC అప్సర AC DTS
చీపురుపల్లి : విష్ణు AC DTS
పాలకొండ : వెంకటగౌరి AC DTS
బొబ్బిలి : వెంకటకృష్ణ AC DTS
గజపతినగరం : వెంకటేశ్వర AC DTS
కొత్తవలస : రాజా AC DTS
చోడవరం : సాయిలక్ష్మి స్క్రీన్-2 AC DTS
సాలూరు : శ్రీలక్ష్మి AC DTS
నరసన్నపేట : రాజేశ్వరి AC DTS
ఎస్.కోట : శ్రీనివాస AC DTS
టెక్కలి : భవాని AC DTS
సోంపేట : శివ AC DTS
ఆమదాలవలస : శ్రీదేవి AC DTS
మధురవాడ : దుర్గ DTS
ఇచ్ఛాపురం : పూర్ణ AC DTS
హీరమండలం : వరలక్ష్మీ AC DTS
రావికమతం : వెంకటేశ్వర AC DTS
నెల్లిమర్ల : సాయిసుభద్ర AC DTS
రణస్థలం : SVC రామాంజనేయ AC DTS
వేములపూడి : వెంకటవేమ AC DTS
పాతపట్నం : ఉమామహల్ AC DTS
బలిజిపేట : రామకృష్ణ AC DTS
వీరఘట్టం : BMR AC DTS
కొత్తూరు : ఉమాశంకర AC DTS
మందస : మహేంద్ర AC DTS
దేవరాపల్లి : మహేశ్వరి AC DTS
జామి : శ్రీలక్ష్మీనరసింహ AC DTS
దార్లపూడి : వరహ AC DTS
మాకవరపాలెం : శ్రీకన్య AC DTS
పాందూరు : MP బాలాజి AC DTS
మాడుగుల : కనకరత్న AC DTS

నేడే విడుదల!







శ్రీనివాస కళ్యాణం
రాజు - శిరీష్ - లక్ష్మణ్ వేగేశ్న సతీష్
హర్షిత్ రెడ్డి మిక్కీ జె మేయర్ సమీర్ రెడ్డి
మధు రామాంజనేయులు బండి రత్నకుమార్
శ్రీమతి అనిత సమర్పించు శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్
రిలీజ్: శ్రీవెంకటేశ్వర ఫిలింస్, ఫోన్: 0891-2515757


# ప్రయోగాత్మక పాత్రలో..



వివాహం తరువాత తన పంథా మార్చుకుంది కథానాయిక సమంత. కొత్త తరహా చిత్రాలకు మాత్రమే ప్రాధాన్యతనిస్తున్నది. రామ్‌చరణ్ నటించిన రంగస్థలం చిత్రంలో రామలక్ష్మిగా డీగ్లామర్ పాత్రలో ఆకట్టుకున్న సమంత త్వరలో ఓ ప్రయోగాత్మక పాత్రలో కనిపించడానికి సిద్ధమవుతున్నట్లు తెలిసింది. వివరాల్లోకి వెళితే.. థ్రిల్లర్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న యూటర్న్ చిత్రంలో పరిశోధనాత్మక జర్నలిస్ట్‌గా నటిస్తున్న సమంత తాజాగా 70 ఏళ్ల వృద్ధురాలిగా నటించడానికి అంగీకరించినట్లు తెలిసింది. వినూత్నమైన కథతో తెరకెక్కనున్న ఈ చిత్రానికి నందినిరెడ్డి దర్శకత్వం వహించనున్నారు. ఓ కొరియన్ సినిమా స్ఫూర్తితో ఈ చిత్ర కథను దర్శకురాలు తెలుగు నేటివిటీకి అనుగుణంగా మార్పులు చేసినట్లు తెలిసింది. ఈ కథను ఇటీవలే సమంతకు వినిపించారని, కాన్సెప్ట్‌లోని కొత్తదనం నచ్చడంతో ఇందులో నటించడానికి ఆమె సుముఖతను వ్యక్తం చేసినట్లు చిత్ర వర్గాల సమాచారం.






రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను
Minimum 7 days
క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

## దివ్యాంగుల స్పెషల్ ఒలింపిక్స్‌లో భవిత విద్యార్థికి కాంస్యం

రావికమతం : విశాఖ పోర్టు స్టేడియంలో జేసిఐ ఆధ్వర్యంలో జరిగిన ఉత్తరాంధ్ర జిల్లాల దివ్యాంగుల స్పెషల్ ఒలింపిక్స్ రావికమతం భవిత కేంద్రం విద్యార్థి కోన తనూజ్‌కుమార్ కాంస్య పతకం సాధించాడు. ఈ పోటీల్లో తనూజ్‌కుమార్ 50 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానం పొందాడు. ఈ సందర్భంగా ఆ విద్యార్థిని మండల విద్యాశాఖాధికారి కె.అప్పారావు, హెచ్‌ఎం బాలస్వామి తదితరులు రావికమతంలో అభినందించారు. ఆ విద్యార్థికి సామర్లకోటకు చెందిన వీరబాబు రూ.516 ప్రోత్సాహకాన్ని ఎంఇఒ చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో సీఆర్‌పి రామారావు, ఐఈఆర్టీ టీచర్లు మహాలక్ష్మినాయుడు, జగన్నాథ నాయుడు ఉన్నారు.

## ప్రారంభమైన టీడీపీ శిక్షణా తరగతులు

అనకాపల్లి : పట్టణంలో జార్జిక్లబ్‌లో తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ శిక్షణాతరగతులు బుధవారం ప్రారంభ మయ్యాయి. ఆరు నెలలు పాటు ఈ శిక్షణాతరగతులు కొనసాగు తా యని, ఈసందర్బంగా నిర్వాహకులు తెలిపారు. బుధ వారం మునగ్ాపాక మండలానికి చెందిన తెలుగుదేశంపార్టీ బూత్ కమిటీ ఇన్ చార్జ్‌లు పాల్గొన్నారు. ప్రారంభ ఎన్నికలలో తీసుకోవా లసిన చర్యలు, తెలుగుదేశం పార్టీ సంక్షేమ పథకాలు ప్రజలలోకి తీసుకువెళ్లడం ప్రజల మద్దతు కూడ గట్టడం అనే అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల హక్కుల సాధనకు సామాన్య ప్రజాపార్టీ నిరంతర పోరాటం

విశాఖపట్నం : ప్రజల హక్కులు కాపాడటంలో సామాన్య ప్రజాపార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈ.చంద్రశేఖర్ అన్నారు. ఆశీల్‌మెట్ట కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నాలుగు లక్షల మంది ఆటో డ్రైవర్లు ఆటోలపై వచ్చే రాబడితో కుటుంబాన్ని నడుపుతున్నారన్నారు. మా పార్టీలోని 50మంది ఆటో డ్రైవర్లు పార్టీ సభ్యత్వం తీసకున్నారు.

ఆటో రిక్షా కార్మికుల హక్కులను, ప్రోత్సహం అందించాల్సిన ప్రభుత్వం వారిపై అక్రమ కేసులు పెడుతూ ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు.ఈ సామాన్య ప్రజాపార్టీ అధికారంలోకి రాగానే ప్రతీ ఆటో డ్రైవర్‌కి రూ.2,000లు ప్రతి నెల 'ఆటో బంధు పథకం' ద్వారా అందజేస్తామని అన్నారు. ఈ సమావేశంలో బి.అప్పారావు, పి.వేణుగోపాల్, గోపాలకృష్ణ, ఎం.వెంకటరమణ, డి.వెంకటరమణ, ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

# లంగరు ఖానా సత్రం భూములు పరిశీలన




భీమునిపట్నం : చిట్టివలస సర్వే నెం 61/7 లో 67 ఎకరముల విలువైన భూములు కబ్జా దారుల బారి నుండి కాపాడడం లో రెవిన్యూ ప్రభుత్వ అధికారులు అలసత్వం వహిస్తున్నారని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి.సత్యనారాయణమూర్తి ఆరోపించారు. పార్టీ నాయకులతో కలిసి అన్యాక్రాంత మైన దేవాదాయ శాఖకు చెందిన లంగరు ఖానా సత్రం భూములు పరిశీ లించారు. ఈ సందర్బంగా సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ భూములు రక్షించుకోడానికి కబ్జా దారులు ఆటంకాలు కల్పిస్తున్నారని ఈభూములపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించి భూకబ్జా దారుల కబంధ హస్తాల నుండి స్వాధీనం చేసుకొని అభూమిలలో విశాఖ నగరంలో ప్రభుతం ఇప్పటికే అర్హులుగా గుర్తించబడిన పేద ప్రజలకు,తగరపువలస భీమిలి ఏరియాలలో ఉన్న అర్హులైన పేదలకు ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

అలాకాని పక్షంలో సిపిఐ గా మేమే ప్రభుత్వం అర్హులుగా గుర్తించిన అర్హులైన పేద ప్రజలను సమీకరించి ఇలాంటి కబ్జా లకు గురైన భూములలోపాకలు నిర్మించడానికి పూనుకుంటామని

ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. సిట్ నివేదిక వెంటనే బయట పెట్టాలని విశాఖ నగరం చుట్టు పక్కల వేల కోట్ల రూపాయలు కబ్జాలకు గురైనాయని సిపిఐ తో పాటు అఖిలపక్ష పార్టీలు చేసిన పిర్యాదు మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఆర్భాటంతో ఏర్పాటు చేసిన సిట్ నివేదిక ముఖ్య మంత్రి గారికి ఇచ్చి మూడు నెలలు దాటినా నివేదిక బయటపెట్టకపోవడానికి కారణం అధికార, ప్రతి పక్ష పార్టీ లకు చెందిన వారికి భూకబ్జా లతో సంబంధాలు వుండడమేనని, ఈనెల10 వ తేదీ లోగా సిట్ నివేదిక బయటపెట్టి అందుకు కారకులైన భూకబ్జా దారులపై పి డి యాక్ట్ పెట్టి నగర బహిష్కరణ చెయ్యాలని వారికి సహకరించిన రెవిన్యూ అధికారులను చట్టప్రకారం శిక్షించాలని అలకాని పక్షంలో మేమే మా దగ్గర ఉన్న సమాచారం మేరకు భూకబ్జా దారుల పేరులు ప్రకటించి ఆభూములలో పేద ప్రజలను సమీకరించి పాకలు నిర్మిస్తామని శ్రీ సత్యనారాయణమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమం లో సిపిఐ గ్రేటర్ విశాఖ నగర కార్యదర్శి మరుపిళ్ల. పైడిరాజు, సహాయ కార్యదర్శి జె.డి. నాయుడు, నగర కార్యవర్గ సభ్యులు అల్లు బాబురావు, ఎస్.కె.రెహమాన్, ఆర్.శ్రీనివాసరావు, వై త్రినాధ్, చిల్లా నర సింహులు, తూతిక. సోమరాజు, ద్వారా.కృష్ణ, చిల్లా అప్పల సూరి,తదితరులు పాల్గొన్నారు.

# తాండవ నీరు విడుదల

నాతవరం : తాండవ జలాశయం నీటిని బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా నీటిపారుదలశాఖ ఎస్ఇ పి.శశిభూషణ రావు తాండవ నీటిని రైతులు పొదుపుగా వాడుకోవాలన్నారు. తాండవ ఆయకట్టు ప్రజలు సుమారు 51.467వేల ఎకరాలు సాగునీటిని అందిస్తుందన్నారు. ఈ నీటిని రైతులు పొదుపుగా వాడుకొని పంటలు పండించుకోవాలని చెప్పారు. జలాశయ పూర్తిస్థాయిలో నీటి మట్టం 380 కాగా 370 అడుగులు ఉందన్నారు. ఈ నీరు సుమారు వంద రోజుల వరకు సరిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదలశాఖ ఇఇ కె.మల్లిఖార్జునరావు, తాండవ డిఇ రాజేంద్రకుమార్, ఇరిగేషన్ డిఇ చిన్నంనాయుడు, తాండవ జలాశయ చైర్మన్ పారుపల్లి కొండబాబు, నాతవరం, నర్సీపట్నం ఎంపిపిలు శింగంపల్లి సన్యాసిదేముడు, సుకల రమణమ్మ, మంత్రి అయ్యన్న తనయులు విజయ్‌బాబు, రాజేష్, ఎఇలు రవికుమార్, విజయన్‌కుమార్, శ్యామ్‌కుమార్, సతీష్‌కుమార్, ఎంపిటిసి కాశపు నూకరాజు, ఆసుపత్రి అభివృద్ధి చైర్మన్ అప్పారావు, నీటి సంఘం అధ్యక్షులు, నీటి సంఘం సభ్యులు, రైతులు పాల్గొన్నారు.



నీటిని విడుదల చేస్తున్న దృశ్యం

## నేడు నిర్మలానంద సంస్మరణ సభ

విజయనగరం: ప్రసిద్ధ అనువాద రచయిత, ప్రజాసాహితీ సాంస్కృతికోద్యమ మాసపత్రిక సుదీర్ఘ సంపాదకులు నిర్మలానంద (ఎం.మల్లేశ్వరరావు) సంస్మరణ సభను మహాకవి గురజాడ అప్పారావు గృహంలో గురువారం సాయంత్రం 6 గంటలకు నిర్వహిస్తున్నామని సాహితీ స్పందన నిర్వాహకులు మరియు వెలుగు సాహితీ సాంస్కృతిక సంస్థ నిర్వాహకులు చీకటి దివాకర్, వెలుగు రామినాయుడు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. నేటితరానికి స్ఫూర్తిదాయకమైన రచయిత నిర్మలానంద అని వారిని స్మరించుకోవటం నాలుగుదశాబ్దాల వివిధ సాహిత్య ప్రక్రియలను నెమరువేసుకోవడమని తెలిపారు. ఈ సభకు సాహితీవేత్తలు, కవులు, రచయితలు విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు.

## గ్రామ పురోణీల క్రమబద్దీకరణకు గడువు పొడిగింపు

రోలుగుంట : గ్రామ పురోణీల క్రమబద్దీకరణకు ప్రభుత్వం ఈ నెల 20వ తేదీ వరకు గడువు పెంచినట్లు తహశీల్దార్ పెంటకోట అప్పలనాయుడు తెలిపారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గ్రామ పురోణజల సంఖ్య అధికంగా ఉండటం, రైతులకు క్రమబద్దీకరణపై సరైన అవగాహన లేక పోవడంతో మరింత గడువు పొడిగించినట్లు చెప్పారు. గతంలో దరఖాస్తు చేసుకున్న రైతులకు కూడా మరోసారి అవకాశం కల్పించారన్నారు. ముందుగా మీ సేవా కేంద్రాల్లో ఆన్‌లైన్ చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి గ్రామాల వారీగా జాబితాలు ప్రకటిస్తామన్నారు. దరఖాస్తుదారులకు ముందుగానే నోటీసులు జారీ చేసి విచారణ జరుపుతామని తెలిపారు. ఇప్పటి వరకు 70 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.

## మున్సిపల్ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలి

విశాఖపట్నం: మున్సిపల్ ఉపాధ్యాయులు అన్ని కేడర్లకూ పదోన్నతలు తక్షణమే కల్పించాలని మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యమ్. రవిసిద్ధార్ధ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు జివియంసి గాంధీ విగ్రహం వద్ద బుధవారం ఎంటీఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ 15 ఏళ్ళుగా మున్సిపల్ ఉపాధ్యాయులు ప్రమోషన్లు లేక అదే కేడర్‌లో పదవీ విరమణ చెందుతున్నారని ఆవేదన వ్యక్తం ఎచేశారు. ఈ సమస్యపై అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న ఫలితం లేకపోయిందన్నారు.

మున్సిపల్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్, డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ పోస్టులు పాఠశాలల పర్యవేక్షణ నిమిత్తం భర్తీ చేయాలన్నారు. మున్సిపల్ ఎడ్యుకేషన్ డైరక్టరేట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు విజయ్‌కుమార్, బ్రహ్మాజి, సత్యనారాయణ, లింగమూర్తి, కిరణ్‌కుమార్, బండారు శ్రీను, చంద్రరావు, బలరామ్, గణపతి, శివకృష్ణ, నరీఫ్ కుమార్ ఇతర ఉత్తరాంధ్ర మున్సిపల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలేవి?



విశాఖపట్నం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు తీరుపై భిక్షాటనే శరణ్యమా? అంటూ ఏపీ నిరుద్యోగి జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు, ఏయూ విద్యార్థి నాయకుడు సమయం హేమంత్‌కుమార్ మండిపడ్డారు. నగరంలో జ్యోతిరావు పూలే విగ్రహాల వద్ద యువత మోకాళ్ళతో భిక్షాటన చేస్తూ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన 20వేల ఉద్యోగాల్లో గ్రూప్-1, 2 గురించి ప్రస్తావించకపోవడం దారుణమన్నారు. కానిస్టేబుల్, ఎస్ఐ ఉద్యోగ వయో పరిమితి 5 సంవత్సరాలు పెంచాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1లో పూర్తవబోయే ఉద్యోగ వయో పరిమితిని పెంచుతూ నూతన జీవోను విడుదల చేయాలని కోరారు. 45 సంవత్సరాల వరకు నిరుద్యోగ భృతి రూ.2వేలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్ రఘునాధ్, సనపల తిరుపతిరావు, షేక్ మహమ్మద్ భాషా, రూపలక్ష్మి, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాపులుప్పాడ గ్రామంలో రైతులు ఆందోళన



భీమునిపట్నం : భీమిలి మండలం కాపులుప్పాడ పంచాయతీ పరదేసిపాలెం, కాపులుప్పాడ గ్రామంలో పంట పొలాల్లోకి కలుషిత నీరు విడుదుల చెయడం పై మంగళ వారం రైతులు ఆందోళన చేశారు. ఈ గ్రామాల్లో సుమారు 200 ఎకరాల భూము లలో పంటలను నిత్యం పండిస్తున్నారు.

జీ.వి.ఎం.సి. పరిదిలోగల బోరవానిపాలెం లో ఉన్న రొయ్యల పిల్లల ఉత్పతి కేంద్రం నుంచి రసాయనాలతో కూడిన వ్యర్థాలను నేరుగా గంబీరం గెడ్డ లో విడుదల చేస్తున్నారని రైతులు ఆరోపిస్తు న్నారు. ఈ కలుషిత నీరు పోతునివాని చెరువు, బాడుగు చెరువు ద్వారా నేరుగా మా పంట పొలాల్లోకి ప్రవహించడం వల్ల పంటలు నాశనం అవుతున్నా యని రైతులు అందోళన వ్యక్తం చేస్తున్నారు.పంటల దిగుబడి పూర్తి స్థాయి లో తగ్గి పోయిందని వాపోయారు.అంటే కాకుండా పోలాల్లోకి పని చేయడానికి వెళితే కలుషిత నీళ్ళు వల్ల చర్మ వ్యాధులు, శ్వాస సబంధిత వ్యాధులు వ్యాప్తి చెందు తున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ కలుషిత నీరు పరదేశిపాలెం, కాపులుప్పాడ గ్రామాల వెంబడి ఈ కలుషిత నీరు ప్రవహించడం వల్ల దుర్వాసనతో అనేక ఇబ్బందులు తున్నామన్నారు.

ఈ నీటిని పశువులు తాగి మృత్యు వాత పడుతున్నాయని వారు వాపోయారు. వెంటనే అదికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోకుంటే కలేక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# టీడీపీ యువతకు అండగా నిలుస్తుంది



విశాఖపట్నం : బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు 37వ వార్డు తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు మరియు రాష్ట్ర గొర్ల మేకల ఫెడరేషన్ డైరెక్టర్ గంకల అప్పారావు అద్వర్యంలో నగరదర్శిని (నగర వికాసం) 1500 రోజులు చంద్రబాబు పాలన అభివృద్ధి ,సంక్షేమ పథం లో ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని 37 వార్డ్ పరిధి బూత్ నెంబర్225 (బర్మా క్యాంపు ), శ్రీనివాస్ నగర్ గ్రామంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ముందు గా స్వర్గీయ అన్న నందమూరి తారకరామారావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అనంతరం ప్రజలను, కార్యకర్త లను ఉద్దేశించి గంకల అప్పారావు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ పరిపాలన 1500 రోజులు పూర్తి చేసిన సందర్భం గా అవకాశం ఇచ్చిన ప్రజలకు అయన అభినందనలు తెలియజేశారు. అనంతరం యువత కు అండగా, ఆసరా గా నిరుద్యోగ భృతి ఇస్తువునందుకు గాను 37 వార్డ్ లో గల యువత కృతజ్ఞతలు తెలుపుతూ గంకల అప్పారావు కేక్ ను కట్ చేయించారు. వార్డ్ లో గల యువత డైనమిక్ లీడర్ మన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు యువత కు అండగా నిలుస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేసారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి గంకల అప్పారావు గారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు గారి 1500 రోజుల పాలన లో రోజుకు 18 గంటలు పనిచేస్తూ దేశవిదేశాల తిరుగుతూ రాష్ట్ర నికి పరిశ్రమలు తీసుకువతున్నారని (ఇట్ కంపెనీ లు , సెల్ కంపెనీలు , కీయ కార్ కంపెనీలు, హీరో మోటార్స్ , ఫార్మసీ కంపెనీ లు) తెహిన ఘనత మన ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడుకె దక్కుతుందని ఆయనకి తోడుగ నిలవాలని ప్రభుత్వ మరియు ప్రయివేట్ రంగాలలో యువతకు నైపుణ్యతను నేర్పించి మరి ఉద్యోగావకాశాలు కల్పించటం లో తండ్రికి తగ్గ తనయుడి గా తండ్రి బాటలో నే నడుస్తూ మన రాష్ట్ర మంత్రి నారాలోకేష్ యువత కు అండగా నిలుస్తున్నారు .

2019 లో జరగ బోయే సార్వత్రి క ఎన్ని కలలో తెలుగుదేశం పార్టీ ని గెలిపించి మనరాష్ట్ర ని అభివృద్ధి పథము లో నడిపించటానికి అందరం కలసి నడుదాం అంటూ ప్రజలకు పిలుపునిచ్చారు .

ఈ కార్యక్రమం లో బూత్ అధ్యక్ష ,కార్యదర్సులు, బూత్ స్థాయి కార్యకర్తలు ,సేవామిత్రులు ,విశాఖ అర్బన్ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అవలనారాయణ స్వామి ,బూత్ కన్వీనర్ గురు ఈశ్వరావు , బోకం నాయుడు, డోకల కృష్ణ, గురు ఈశ్వరరావు, అక్కు నాయుడు ,మెరుగు అప్పలనాయుడు సుజాత ,యాగాటి ఆదిలక్ష్మి ,వడిసెలచిన్నములు ,సుజి ,సిరసపిల్లి సత్యనారాయణ రాజు ,రొంగలి మహేశ్వరరావు,వడ్డె సత్యనారాయణ ,గుమ్మడి కుమారస్వామి ,మొర్థ రాజారావు, వరలక్ష్మి నాగమణి ,వడబోయిన వెంకటలక్ష్మి ,అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## స్పీడ్‌బోట్లు యజమానులను ప్రభుత్వం ఆదుకోవాలి

విశాఖపట్నం: చేపల వేటలో ప్రభుత్వ సహకారంతోనే హైస్పీడ్ మోటర్లను అమర్చి వేట సాగిస్తున్నామని దీనిపై చిన్న బోట్లు యజమానులు చేస్తున్న అభ్యంతరాలకు ఎటువంటి శాస్త్రీయ దృకృథం లేదని ఫిషింగ్ హార్బర్ స్పీడ్ బోట్లు యజమానుల సంఘం అధ్యక్షుడు కంటుముచ్చు బుజ్జి అన్నారు. బుధవారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో ఒకప్పుడు పరిమితంగా పదుల సంఖ్యలో బోట్లు వుండేవని, తక్కువ ఆయిల్, ఐస్ నిల్వ చే సుకుని ఒక్క రోను చేపల వేటకే వెళ్లడం జరిగేదని పేర్కొన్నారు. ఆర్థిక స్థోమత మేరకు బోటు యజమానులు 280 హెచ్‌పి వరకు మాత్రమే హై స్పీడ్ ఇంజన్ల బోట్లు ఏర్పాటు చేయడమైనదని అన్నారు. స్పీడ్ ఇంజన్ల వలన కలిగే ఉపయోగాలు ఫిషరీస్ డిపార్ట్‌మెంట్ చేత చిన్నబోట్లు యజమానులకు తెలియజేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకునేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రికి వినతి పత్రం పంపినట్లు చెప్పారు.

ఈ సమావేశంలో నరసింగరావు, మైలపల్లి చిన్న, గురుమూర్తి, మసేను, ఎర్రన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభానికి సిద్ధంగా విద్యుత్ సబ్‌స్టేషన్

నాతవరం : మండలంలోని ఎంబి.పట్నం, గన్నవరం మెట్ట మధ్యలో నూతనంగా నిర్మించిన 33కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభానికి సిద్ధంగా ఉంది. చినగొలుగొండపేట, నాతవరం గ్రామాల్లో 33కెవి విద్యుత్ సబ్‌స్టేషన్లు రెండు ఉన్నాయి. వినియోగదారు లకు పూర్తి స్థాయి విద్యుత్ సరఫరా చేయడం లేదు. దీంతో రూ.2కోట్లతో ఎంబి.పట్నం, గన్నవరం మెట్ట మధ్యలో కెవి.విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మించారు.

WANTED
• PERSONAL ASSISTANT
• CASHIER
• PHOTO GRAPHER CUM DESIGNER
• OFFICE ASSISTANT
• MARKETING EXECUTIVES
93942 93547

EDUCATION
PASS IN SHORT PERIOD
(for Discontinued A.U)
B.A / B.Com / B.Sc / M.A / M.Com / M.Sc / Diploma / B.Tech/10th /Inter One Sitting
9848721118, 9848731118

# రన్ ఆడంకు ప్రచారకర్తగా ధోనీ



చెన్నై : దేశంలోనే తొలి 360 డిగ్రీల పర్యావరణ సహిత క్రీడా

సాంకేతిక సంస్థగా నిలిచిన రన్ ఆడంకు భారత స్టార్ క్రికెటర్ మహేంద్ర సింగ్ ధోనీ ప్రచారకర్తగా వ్యవహరించ నున్నారు. అంతేకాదు, ఈ కంపెనీలో ఇప్పటికే 25శాతం వాటా కూడా తీసుకున్నారు. ప్రతిభావంతులైన క్రీడాకారులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవకాశాలు కల్పించేందుకు రన్ ఆడం సంస్థ కృషి చేస్తోంది. ఇందుకోసం స్పాన్సర్లు, క్రీడా నిపుణులు, కోచ్‌లు, అకాడమీల అనుసంధానంగా క్రీడా వనరులను క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకొస్తుంది. రన్ ఆడంకు ప్రచారకర్తగా నియమితులైన ధోనీ చెన్నై వచ్చారు. సంస్థ ఎండీ, సీఈఓ కేవై సెల్వన్ సమక్షంలో ధోనీని ప్రచారకర్తగా ప్రకటించారు. స్థానిక క్రీడాకారుల కలలను నెరవేర్చేందుకు రన్ ఆడం ఒక వారధిగా నిలుస్తుందని, క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆ సందర్భంగా ధోనీ పిలుపునిచ్చారు.






## కోహ్లీ..బ్యాట్స్‌మెన్‌గా ఎప్పుడూ సంతృప్తి చెందకు

### నీ లక్ష్యాలపైనే దృష్టి పెట్టు: సచిన్

లండన్: నీ మనసు ఏం చెబుతుందో దాన్నే నమ్ము. నువ్వు అందుకోవాలనుకున్న లక్ష్యాలపైనే దృష్టంతా పెట్టు ఈ వ్యాఖ్యలు ఎవరు అన్నారో తెలుసా మాస్టర్ బ్లాస్టర్ సచిన్ తెందుల్కర్. ఇంతకీ ఎవర్ని ఉద్దేశించి సచిన్ ఇలా అన్నారో తెలుసా.. భారత క్రికెట్ జట్టు సారథి విరాట్ కోహ్లీని.

భారత్-ఇంగ్లాండ్ మధ్య ప్రస్తుతం ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్ జరుగుతోంది. ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగిన తొలి టెస్టులో భారత్ 31 పరుగుల తేడాతో ఓడిపోయింది. దీంతో పలువురు పుజారాను జట్టులోకి తీసుకోకపోవడం, ధావన్‌కు చోటు కల్పించడం తదితర అంశాలపై కోహ్లీని లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పిస్తున్నారు. మరో పక్క ఇంగ్లాండ్ కూడా కోహ్లీ కోసం ప్రత్యేక వ్యూహాలను సిద్ధం చేస్తోంది.

ఈ నేపథ్యంలో కోహ్లీని ఉద్దేశించి సచిన్ మాట్లాడాడు. ఈ సందర్భంగా నేను ఒకటే చెప్పాలనుకుంటున్నాను. ప్రస్తుతం నువ్వు ఎలా నీ పనిని చేసుకుపోతున్నావో.. అదే కొనసాగించు. నీ చుట్టూ జరిగే దాని గురించి ఆందోళన చెందకు. నీ మనస్సు ఏం చెప్తుందో అదే నమ్ము. నువ్వు ఏం సాధించాలనుకుంటున్నావో దానిపైనే దృష్టి పెట్టు. అనుకూలంగానే ఫలితాలు వస్తాయి.

# అధునాతన సాంకేతిక పురోగామి ఎస్‌బిఐ

- ఎస్‌బిఐ మోపాడ్‌ను లక్కీ షాపింగ్‌మాల్‌లో ప్రారంభం
- సాంకేతిక మార్పులను ఎప్పటికప్పుడు అనుకరిస్తున్నాం
- ఎస్‌బిఐ అమరావతి సర్కిల్ సీజీఎం మణి పల్వేశన్



విశాఖ సిటీ: భారతీయ స్టేట్ బ్యాంక్ సాంకేతిక పురోగతిలో అప్రతిహతంగా ముందుకు దూసుకుపోతోందని ఎస్‌బిఐ అమరావతి సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ మణి పల్వేశన్ అన్నారు. ఎస్‌బిఐ బడ్డీ, భారత్ క్యు ఆర్ వంటి అత్యంత వేగమైన ఎస్‌బిఐ సాంకేతిక ఉపకరణాల సమాహారంగా రూపొందిన మోపెడ్‌ను నగరంలోని ప్రముఖ వస్త్ర వ్యాపార సంస్థ లక్కీ షాపింగ్ మాల్ (డాబా గార్డెన్స్)లో ప్రారంభించారు. ఈ సందర్భంగా పల్వేశన్ మాట్లాడుతూ ఖాతాదారుల అవసరాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు తన విధానాలను ఆధునిక తీరులో మార్చుకుంటూ రెండు దశాబ్దాలుగా బ్యాంకు ప్రగతి పురోగామిగా ముందుకు సాగుతోందని అన్నారు. భవిష్యత్తులోనూ మారుతున్న అభిరుచులకు అనుగుణంగా మార్పులను ఎప్పటికప్పుడు తీసుకువస్తూ, ఎస్‌బిఐ భారతీయులందరి బ్యాంకుగా ఎప్పటికీ నిలిచిపోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్‌బిఐ, విశాఖపట్నం డిజిఎం ఎంబి దివాకర్ మాట్లాడుతూ దేశంలోనే అగ్రగామి వాణిజ్య బ్యాంకు అయిన ఎస్‌బిఐ, ఆన్‌లైన్ సేవల్లో ఎంతో పరిణతితో ప్రజల హృదయాలకు చేరువయిందని పేర్కొన్నారు. బ్యాంకు ప్రతిష్ఠాత్మకంగా దేశమంతా ప్రారంభించిన మోపాడ్ సేవలను విశాఖపట్నంలో ప్రారంభించడం ముదావహమని పేర్కొన్నారు. ఆ విధంగా విశాఖపట్నానికి ఎంతో గౌరవాన్ని ఇచ్చినట్లుగా తెలుస్తోందని, మరిన్ని సేవలకు భవిష్యత్తులో విశాఖ వేదిక కాగలదని ఆయన అభిప్రాయపడ్డారు. ఘనంగా జరిగిన ఈ కార్యక్రమంలో లక్కీ షాపింగ్ మాల్ అధినేతలు జి. శ్రీనివాసరావు, ఎస్. రత్తయ్య, జి. సుబ్రహ్మణ్యం (స్వామి), ఎస్‌బిఐ రీజనల్ మేనేజర్ జివి శాస్త్రి, ద్వారకా నగర్ శాఖ చీఫ్ మేనేజర్ కోటేశ్వరరావు, అధికారులు పాల్గొన్నారు.

*అనంతరం జరిగిన కార్యక్రమంలో భాగంగా ఎస్‌బిఐ క్లియరింగ్ సెల్ కార్యాలయాన్ని, సాలిగ్రామపురం శాఖ నూతన ప్రాంగణాన్ని శ్రీమణి పల్వేశన్ ప్రారంభించారు. ఘనంగా జరిగిన ఈ కార్యక్రమాల్లో ఎస్‌బిఐ, విశాఖ సబర్బన్ రీజియన్ అధికారులు, ఖాతాదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.*

## జగన్‌పైనే 'ఆశ'లన్నీ..



తూర్పుగోదావరి :చిన్న వేతనంతో యాతన పడుతున్నామని, జగన్‌పైనే ఆశలు పెట్టుకున్నామని ఆశ కార్యకర్తలు అన్నారు. పాదయాత్రలో శృంగవరం వద్ద జగన్‌కు తమ సమస్యలను చెప్పుకున్నారు ఆశ కార్యకర్తలు ఉర్ల రాజారత్నం, అరిగెల నారాయణమ్మ, బి.లోవకుమారి, జి.లక్ష్మి, గెడ్డం కుమారి, వై.సత్యవతి తదితరులు. సమానపాలన, వేతనాల పెంపు, ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించే అన్ని సదుపాయాలను కల్పించాలని తాము కోరుతున్నామని జగన్‌కు చెప్పారు. వైఎస్సార్ 2006లో తమకు ఉద్యోగావకాశాలు కల్పించారని, ఆయన తనయుడిగా జగన్ తమ సమస్యలను పరిష్కరిస్తాడని ఆశిస్తున్నామని అన్నారు.


LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750


# అభివృద్ధికి దూరంగా 'గిరి'జనం

## ప్రభుత్వాలు మారినా వారి బతుకులు దుర్భరమే.. ఒడిదుడుకుల బతుకులు ..

**నేడు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం**

ప్రపంచవ్యాప్తంగా తొంభై దేశాల్లో 37 కోట్ల ఆదివాసుల జనాభా ఉంది. ఏడు వేలకుపైగా భాషలు, అయిదు వేలకుపైగా భిన్న సంస్కృతులు ఆదివాసీ ప్రాంతాల్లో ఉన్నాయి. ప్రకృతితో పెనవేసుకున్న పర్యావరణహిత సంప్రదాయాలు ఆదివాసీ జీవనశైలిలో అంతర్భాగం. ప్రపంచవ్యాప్తంగా ఆదివాసులు తీవ్రమైన సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్నారు. అటవీ భూములు, సహజ వనరులే వారికి జీవనాధారం. ఐక్యరాజ్య సమితి, క్షేత్రస్థాయిలో వివిధ ప్రభుత్వ వ్యవస్థలో- ఆదివాసుల హక్కులకు రక్షణ కవచాలు ఏర్పాటు చేశాయి. కానీ, ఆ కవచాలకు ఎప్పటికప్పుడు, ఎక్కడికక్కడ తూట్లు పడుతూనే ఉండటం విచారకరం. సాగు చేసుకొంటున్న భూములు కోల్పోవడం, అభివృద్ధి పేరిట వనరులను హరించివేయడం; అభివృద్ధి ప్రాజెక్టులు, ఖనిజ తవ్వకాల్లో నిర్వాసితులుగా మారడంవల్ల ఆదివాసులు ఉపాధి, విద్య, ఆర్థిక అవసరాల కోసం నగర ప్రాంతాలకు వలసపోతున్నారు. నగర జీవనంలో వీరికి కనీస పౌర సేవలూ అందడం లేదు. అంతులేని విచక్షణ వీరిని వెంటాడుతోంది. రేపు ప్రపంచ ఆదివాసుల దినోత్సవం. ఈ సందర్భంగా వనరులపై వారి హక్కులకు భరోసా కల్పించడంతోపాటు, వలస జీవనంలో వారికి ఎదురయ్యే సవాళ్లపై సమితి దృష్టిసారించింది.

### ఒడుదొడుకుల బతుకులు

అంతర్జాతీయంగా ఆదివాసులకు హక్కులు కల్పించడంపై 24 ఏళ్ల క్రితం ప్రపంచదేశాలతో ఐక్యరాజ్య సమితి సమగ్ర ఒడంబడికను రూపొందించింది. ఆనాటి నుంచీ ఏటా వివిధ నినాదాలతో ఆదివాసీ దినోత్సవాలను ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. భారత్‌లోనూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ దినోత్సవాలను గడచిన కొన్నేళ్లుగా ఘనంగా నిర్వహిస్తున్నాయి. 2011జనాభా లెక్కల ప్రకారం దేశంలో 8.6శాతం అంటే 10.42 కోట్ల ఆదివాసులు ఉన్నారు. ఇందులో 461 రకాల ఆదివాసీ తెగలు ఉన్నాయి. వీరిలో 90శాతం అటవీ ప్రాంతాల్లో వ్యవసాయం, వేట, అటవీ ఉత్పత్తులపై ఆధారపడి జీవిస్తున్నారు. గిరిజనులను ప్రగతిబాట పట్టించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొత్త పథకాలు, కార్యక్రమాలు అమలుచేస్తున్నా, ఫలితాలు అంతంతమాత్రంగా ఉన్నాయి. కేంద్ర గిరిజన సంక్షేమశాఖ గణాంకాల ప్రకారం దేశవ్యాప్తంగా 2.33 లక్షల కుటుంబాల్లో 40.6 శాతం కుటుంబాలకు మాత్రమే గృహ సదుపాయం ఉంది. 19.7శాతం గిరిజనులకు మాత్రమే తాగునీరు అందుబాటులో ఉంది. వైద్య ఆరోగ్యశాఖ గణాంకాల ప్రకారం దేశవ్యాప్తంగా గిరిజన ప్రాంతాల్లో 4,355 ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు అవసరం. అయితే 3,893 ఆరోగ్య కేంద్రాలు మాత్రమే పనిచేస్తున్నాయి. గిరిజన ప్రాంతాల్లో ఆర్థిక, సామాజిక, ఆరోగ్య సేవలపరంగా ఎదురవుతున్న సవాళ్లకు అక్షరాస్యత శాతం పెరగకపోవడం ప్రధాన అవరోధంగా మారింది.

దేశవ్యాప్తంగా 2011 జనాభా గణాంకాల ప్రకారం పది రాష్ట్రాల్లోని 86 జిల్లాల్లో గిరిజనుల అక్షరాస్యత శాతం 35 శాతానికి మించలేదు. గిరిజనుల్లో మొత్తంగా 39 శాతం, మహిళల్లో 48 శాతం నిరక్షరాస్యులున్నారు. అయిదోతరగతిలోపు 30 శాతం, పదోతరగతి లోపు 68 శాతం మధ్యలోనే చదువుకు స్వస్తి చెబుతున్నారు. గిరిజనుల్లో దేశవ్యాప్తంగా డిగ్రీ పూర్తి చేసుకొని ఉన్నత చదువులకు వెళుతున్నవారు 0.9 శాతం మాత్రమే. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఆదివాసుల సంక్షేమం కోసం నోడల్ ఏజెన్సీగా గిరిజన సంక్షేమ శాఖ ఉన్నప్పటికీ- క్షేత్రస్థాయిలో దాని తరపున





ప్రత్యేకమైన అమలు యంత్రాంగం లేకపోవడం బాధాకరం.

నిర్దేశిత రాజ్యాంగ నియమాలు, చట్టాల అమలులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం కొరవడుతోంది. ఆదివాసీ ప్రాంతాల భౌగోళిక, సామాజిక పరిస్థితుల దృష్ట్యా రాజ్యాంగ రూపకర్తలు అయిదు, ఆరు షెడ్యూళ్లలో ప్రత్యేక పాలన అధికారాలు నిర్దేశించారు. వాటి ప్రకారం గిరిజన ప్రాంతాల్లో ఏటా వాస్తవ స్థితిగతులు గుర్తించి ప్రభుత్వాలు చేపట్టాల్సిన ప్రత్యేక చర్యలను నివేదించే అధికారం రాష్ట్రాల్లో గవర్నర్లకు ఉంది. కానీ, ఈ అధికారాలను గవర్నర్లు వినియోగించుకోవడంలేదు. గిరిజన ప్రాంతాల్లో ప్రాజెక్టులు, పరిపాలనకు సంబంధించి గిరిజన సలహా మండళ్ల పాత్ర కీలకం. రాష్ట్రాల్లో ఇవి తరుచూ సమావేశం కావడమే లేదు. అడవిపై హక్కుల విషయంలో చారిత్రక తప్పిదాలను సరిదిద్దే పేరిట రూపుదిద్దుకున్న అటవీ హక్కుల గుర్తింపు చట్టం-2006, ఆదివాసీ గ్రామసభలకు స్వీయపరిపాలన హక్కులు కల్పించే పంచాయతీ రాజ్ షెడ్యూలు ప్రాంతాల విస్తరణ చట్టం (పెసా)-1996, భూ బదలాయింపు నిషేధ చట్టం (1/70) వంటివాటి అమలులో నిర్లక్ష్యం రాజ్యమేలుతుంది. 1996లో అమలులోకి వచ్చిన పెసా చట్టం ప్రకారం 17 ఏళ్ల తరవాత 2013లో తెలుగు రాష్ట్రాల్లో గ్రామసభలను నోటిఫైచేస్తూ ప్రకటన ఇచ్చారు. 2014లో గ్రామసభలు ఏర్పాటైనా అవి కార్యాచరణకు రాని దుస్థితి. అటవీ హక్కుల గుర్తింపు కోసం పంచాయతీల స్థాయిలో 2008లో కమిటీలు వేశారు. వాటి పదవీకాలం ముగిశాక, 2014లో మరోసారి పంచాయతీ పాలకవర్గాలను ఏర్పాటు చేశారు. ఇటీవలే వాటి పదవీ కాలం ముగిసింది. ఈ అయిదేళ్లలో హక్కులు గుర్తించడానికి క్షేత్రస్థాయి కమిటీలను నియమించకపోవడంతో తెలుగు రాష్ట్రాల్లో అటవీ హక్కుల అమలు ప్రక్రియ అగమ్యగోచరంగా మారింది.

### సిఫార్సులపై ఉదాసీనత

జాతీయ స్థాయిలో గిరిజనుల అభివృద్ధికి నేటికీ ఓ సమగ్ర జాతీయ విధానం అమలులోకి రాకపోవడం విచారకరం. యూపీఏ ప్రభుత్వం 2006లో జాతీయ గిరిజన విధాన ముసాయిదాను రూపొందించింది.

ఆ విధానంపై దేశవ్యాప్తంగా గిరిజన ప్రాంతాల్లో అభిప్రాయాలనూ సేకరించారు. తరవాత 2013లో కేంద్ర ప్రభుత్వం గిరిజనుల ఆర్థిక, సామాజిక, విద్య, ఆరోగ్య స్థితిగతులను అధ్యయనం చేసి ప్రత్యేక జాతీయ గిరిజన అభివృద్ధి విధానం తీసుకొచ్చేందుకు ప్రొఫెసర్ వర్గీనియస్ ఖాకా నేతృత్వంలో ఉన్నతస్థాయి కమిటీని నియమించింది. గిరిజనులు అనుభవిస్తున్న దుర్భర స్థితిగతులను వెల్లడిస్తూ ఆ కమిటీ సమగ్ర నివేదికను 2014లో కేంద్ర ప్రభుత్వానికి సమర్పించింది. ఈ క్రయ విక్రయాలు, ఎగుమతుల్లో మధ్య దళారులు, వాణిజ్య సంస్థలతో పోలిస్తే గిరిజనులు సంపాదించేది నామమాత్రమే! గిరిజన సహకార మార్కెటింగ్ వ్యవస్థలను ఎక్కడికక్కడ బలోపేతం చేయాలి. ఆ వ్యవస్థలు తయారు చేసిన ఉత్పత్తులను స్థానికంగానే ప్రాసెస్ చేసి బయట మార్కెట్‌కు విక్రయించే విధానాలను అందిపుచ్చుకోవాలి. గిరిజన ప్రాంతాల అభివృద్ధిలో పెసా చట్టం నిర్దేశించిన గ్రామసభలనూ భాగస్వాములను చేయాలి. గిరిజన ప్రాంతాల్లో అవసరాలను గ్రామసభల ద్వారా గుర్తించి ప్రాధాన్య క్రమంలో మౌలిక వసతులను కల్పించాలి. గ్రామసభలను బలోపేతం చేయడం ద్వారానే గిరిజనులను ఆర్థికంగా, రాజకీయంగా సాధికారత బాట పట్టించవచ్చు. గిరిజన ప్రాంతాల భౌగోళిక, సామాజిక, సంప్రదాయ సంక్లిష్టతలతో నిమిత్తం లేకుండా అభివృద్ధి నమూనాలను అమలు చేస్తూపోతే, వాటివల్ల ప్రయోజనం ఉండదన్న విషయం గుర్తించాలి!

*- ( విజయభాను ప్రతినిధి - అనంతగిరి )*

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com